నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 249 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 28 గురువారం,నవంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## కామ్రేడ్ సంకోజి బ్రహ్మాచారి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్**





జవహర్ నగర్ నగర నిజం నవంబర్ 27కామ్రేడ్ సంకోజి బ్రహ్మాచారి అకాల మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి క్రీం లోటు అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం బాల మల్లేష్ పేర్కొన్నారు బుధవారం జోహార్ నగర్ పరిధిలోని సిపిఐ కాలనీ లో నివాసం ఉంటున్న సంకోజ్ బ్రహ్మాచారి రాత్రి గుండెపోటుతో చనిపోవడం బాధాకరమని ఎన్ బాల మల్లేష్ పేర్కొన్నారు పేద ప్రజల హక్కుల కోసం నిరంతరము పోరాడిన కామ్రేడ్ బ్రహ్మాచారి అని కొనియాడుతూ ఆయన మరణం కు తీవ్ర సంతాపము తెలియజేశారు ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ్. తోటపల్లి శంకర్ అల్వాల్ సిపిఐ కార్యదర్శి కే సహదేవ్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు ఎస్.కె.మీరా సిపిఐ నాయకులు నాగేశ్వరమ్మ ఎస్కే మస్తాన్ బి మల్లిక సిపిఐ కాపుర మండల కార్యదర్శి దర్శనం యాదగిరి సిపిఐ నాయకులు పి నరసింహ డి జంగయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## మరికల్ జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనికి

**మరికల్ మండల తాసిల్దార్ మహమ్మద్ జమీల్**



నారాయణపేట,నవంబర్,27,( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మరికల్ మండల తాసిల్దార్ మహమ్మద్ జమీల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో గల మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. బియ్యము సరుకులను ఆయన స్వయంగా పరిశీలించారు. పరిసరాలను విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలంటూ మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఏజెన్సీలను పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ ఆదేశాలంటూ ఆయన హెచ్చరించారు. మరికల్ మండల తాసిల్దారు వెంబడి మండల ఆర్ ఐ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## 30న శ్రీ శ్రీ శ్రీ శ్రీ ఉమామహేశ్వర స్వామి జాతర మహోత్సవములు

**దేవాలయం పూజారి శ్రీ గురు నంబి ప్రభాకర్ అయ్యా స్వాములు**



నారాయణపేట,నవంబర్ 27, (నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని యమ్నోన్ పల్లి గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మోత్సవాలు ఈనెల డిసెంబర్ 2 తారీకు నిర్వహించడం జరుగుతుందని దేవాలయం పూజారి శ్రీ గురునంబి ప్రభాకర్ అయ్యా విలేకరుల సమావేశంలో తెలిపారు. దేవాలయంలో ఈనెల 30న నవగ్రహ పూజా కార్యక్రమం, శాంతి హోమం వార్షిక గురుపూజ, అన్నదాన కార్యక్రమం భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఉమామహేశ్వర స్వామి వారి జలభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ద్వాదశ వ్రతము నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామివారి మంగళ గౌరీ బోనాలు, అగ్నిగుండం అన్నదానం భజన సంస్కృతి రెటాపెట్ల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గెలిచిన వారికి ముగ్గురిని ఓడించిన వారికి వెండి కడియం వేయడం జరుగుతుందన్నారు. ఈనెల 30న నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి హాజరవుతారని ఆయన వివరించారు. పూజా కార్యక్రమానికి భజన కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు శివ స్వాములు పెద్ద ఎత్తున హాజరవుతారని ఆయన వివరించారు.

## కరెంట్ టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచిన గౌతమ్ హై స్కూల్ విద్యార్థి సరిత



నారాయణపేట,నవంబర్27,( నగర నిజం ):20 వ ఇంటర్నేషనల్ ఇన్విటేషన్ కరాటే టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫైట్ విభాగం లో మొదటి స్థానం కైవసం చేసుకున్న మన గౌతమ్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని సరిత ను అభినందిస్తున్న కరెస్పాండంట్ రాజేందర్ రెడ్డి గారు ప్రిన్సిపాల్ అనిత గారు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## కోయిసాగర్ ను సందర్శించిన గురుకుల విద్యార్థులు



నారాయణపేట,నవంబర్ 27,( నగర నిజం): నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన గురుకులం విద్యార్థులు మంగళవారం ప్రఖ్యాత కోయిల్ సాగర్ ప్రాజెక్టును సందర్శించారు. కార్తీక మాసం వన భోజనం కార్యక్రమంలో భాగంగా కోయిల్ సాగర్ ను సందర్శించినట్లు గురుకులం ప్రిన్సిపల్ ఎం.రాజారాం తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సాంబయ్య నాయక్ పిడి డా.రాంమోహన్ గౌడ్ కొండాపూర్ గిరిజన పాఠశాల కళాశాల ఉపాధ్యాయ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. నిరంతరం తరగతి గదికి పరిమితమైన విద్యార్థులు ఈ విహార యాత్రలో ప్రాజెక్టు పరిసరాలను పరిశీలిస్తూ కొత్త అనుభూతిని పొందారు.

## వికలాంగులకు పింఛన్,బస్సు సౌకర్యం కల్పించాలి



నారాయణపేట, నవంబర్ 27,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు బుధవారం వికలాంగులకు పింఛన్ సౌకర్యం కల్పించాలంటూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మరికల్ మండల వికలాంగుల కమిటీ అధ్యక్షులు పల్లె గడ్డ కే రాములు పని డిమాండ్ చేశారు. బుధవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీ ఓ అధికారికి వికలాంగుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగామరికల్ మండల అధ్యక్షులుగా కే రాములు పల్లెగడ్డ గారిని ఉపాధ్యక్షులుగా హనుమంతు కార్యదర్శిగా మల్లేష్ ఆశప్ప నీ నారాయణపేట డిస్టిక్ ప్రధాన కార్యదర్శి కాశన్న గారి ఆధ్వర్యంలో కమిటీ వేయడమైనది అలాగే వికలాంగుల హక్కుల సాధన కొరకు పోరాటం చేయుచున్నాను వికలాంగులకు రు,6000 పెన్షన్ ఉచిత బస్సు పాసు వికలాంగులకు త్వరగా ప్రభుత్వం గుర్తించి జారీ చేయాలని ఎంపీడీవో మేడంకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.







# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



నారాయణపేట,నవంబర్ 27(నగరనిజం):నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహా గౌడ్ ను పోలీసులు బుధవారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. పాఠశాలలో రెండోసారి ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని అట్టి సంఘటనపై టిఆర్ఎస్ పార్టీ నేతలు ఉద్దేశంతో చేపట్టారు. అరెస్టు చేసి తప్పులు కనువిప్పు కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వాని కె సాధ్యమన్నారు.

# విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టులు



నారాయణపేట నవంబర్ 27, ( నగర నిజం ):భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మాగనూరు మండలం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, మరియు సిఐటియు నాయకులను అక్రమ రెస్టులు చేయడం సరికాదని సిపిఎం సీనియర్ నాయకులు భరత్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి పరామర్శిస్తూ వారు మాట్లాడుతూ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో నిన్న అనగా మంగళవారం రోజు 40 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యి 40 మంది విద్యార్థులను మక్తల్ హాస్పిటల్ కి తరలించారు విద్యార్థులకు నానమైన భోజనం అందించకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతు నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ గారు గత వారం రోజుల క్రితం అక్కడ ప్రభుత్వ హైస్కూల్లో పనిచేస్తున్న హెడ్మాస్టర్,మరియు ఎంఈఓ, డీఈవో ని సస్పెండ్ చేశారు కానీ మళ్ళీ అదే పరిస్థితి జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో మళ్లీ ఫుడ్ పాయిజన్ జరిగింది దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ గారిని తక్షణమే సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. అక్రమ అరెస్టులు చేసిన ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు నాయకులు పరామర్శిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, నయుం, డివైఎఫ్ఐ నాయకులు రాఘవేందర్, నరేష్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాకేత్, అంబరీష్, శివ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మన్సురాబాద్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో నిత్య అన్నదాన సమర్పణ

### బుధవారం నాడు అన్నదాత ప్రభులు హసీనా బాబ్జి దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు.



మన్సురాబాద్ /నగరనిజం: మన్సురాబాద్అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రసన్న ప్రియఅయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో ప్రతిరోజు నిర్వహించే నిత్య అన్నదాన సమర్పణలో భాగంగా బుధవారం నాడు అన్నదాత ప్రభులు హసీనా బాబ్జి దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... అయ్యప్ప భక్తులకు ఈ అన్నదాన సమర్పణ చేయడానికి మాకు చాలా సంతోషంగా ఉందని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా అందరిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వామి మాల దారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు

**ధర్మ సమాజ్ పార్టీ**



నారాయణపేట,నవంబర్ 27, ( నగర నిజం ):నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండల కేంద్రంలోని గత వారం రోజులుగా వరుస ఫుడ్ పాయిజన సంఘటనపై ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి ఫుడ్ పాయిజానికి గల కారణాలు మధ్యాహ్నం భోజనం కాదని పాఠశాల పరిసర ప్రాంతంలో ఉన్న దుకాణాల నుండి పిల్లలు తెచ్చుకొని తిన్న తినుబండారాల నుండి జరిగిందని చెప్పడము ఈ సమస్యను పక్కదారి పట్టించడమే,మాగనూరు జిల్లా ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజనము,మంచినీళ్లు,వంట సరుకులు వీటన్నింటినీ కూడా ఫుడ్ సేఫ్టీ అధికారుల ద్వారా పరీక్షించి సమస్య ఎక్కడ ఉందో తెలుసుకొని సమస్యని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ధర్మసమ్మజ్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము,ఈ స్కూల్లో ఇంతకు ముందు వంట చేస్తున్న సిబ్బంది మొత్తం కూడా మొదటిసారి ఫుడ్ పాయిజన్ అయినప్పుడు తొలగించడం జరిగింది కాబట్టి కొత్తగా మహిళా సంఘం ఆధ్వర్యంలో దళిత మహిళలను వంట చేయడానికి నియమించడం జరిగింది వారు కేవలం ఒకేరోజు వంట వండిన దళిత మహిళలపై నింద వేసే ప్రయత్నం ఈరోజు ప్రభుత్వం చేస్తా ఉంది మొత్తానికి మధ్యాహ్న భోజనం ఫుడ్ పాయిజన్ విషయంలో ప్రభుత్వ వైఫల్యాన్ని పక్కదారి పట్టించేందుకు రకరకాల కారణాలతో తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తుంది ఫుడ్ పాయిజన్ గల కారణాలను పరిశీలించి పరిష్కరించి పరాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడడం మీ బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యంత్రంగానికి ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ నారాయణపేట జిల్లా కమిటీ నాయకులు గువ్వల శివరాజ్,శ్యామ్, దేవిడ్,బలిజ వీరేష్,గోపాలకృష్ణ,జి కృష్ణ,మన్నెం,అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్ట్‌ను పరామర్శించిన హైకోర్టు అడ్వకెట్

**జర్నలిస్ట్ నరేష్ కు ఆపదలో అండగా బిఆర్ఎస్ నాయకుడు,అడ్వకెట్-మందడి సరోజ్ రెడ్డి**



నవంబర్ 27,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన సివిఆర్ న్యూస్ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న నరేష్ గత కొన్ని రోజుల క్రితం రోడ్ ప్రమాదంలో గాయపడడం జరిగింది.ఈ సమాచారం తెలుసుకున్న దేవరకద్ర నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు,హైకోర్ట్ అడ్వకెట్ మందడి సరోజ్ రెడ్డి జర్నలిస్టు నరేష్ స్వగ్రామం వెంకటాయపల్లి వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా సరోజ్ రెడ్డి మాట్లాడుతూ నరేష్ తొందరగా కోలుకోవాలని,వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.

## పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు అందించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 27హవెలిఘాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి మెదక్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పుస్తె మట్టెలను హవెలి ఘనపూర్ గ్రామ మాజీ సర్పచ్ మేకల . సునీత సాయిలు ద్వారా వధువు పెళ్ళికి కు పుస్తెమట్టెలు పంపించారు. బుధవారం నాడు మాజీ సర్పంచ్ మేకల సునీత సాయిలు పూసల లక్ష్మి కృష్ణ దంపతుల కూతురు వధువు హేమలత కు పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా హవెలిఘనపూర్ గ్రామం తరపున మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామచంద్రారెడ్డి, కమ్మరి ఆంజనేయులు, గుండ సత్యనారాయణ,కుమ్మరి శేఖర్,మన్నె శ్రీనివాస్, పోచెందర్,శ్రీకాంత్, నాగరాజు,ఎరుకల కుమార్, కల్ల అరవింద్, పూసల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులకు విడుదలకు కృషి

**ఐటిఐ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నేరుగా పాలిటెక్నీక్ అనుమతించాలి**
**ప్రైవేటు ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీకి కృషి చేస్తా**
**గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్ ,27,(నగర నిజం): రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదలకై కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. బుధవారం గజ్వేల్ పట్టణంలో పలువురు ఉపాధ్యాయులను, ,పట్టభద్రులను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ,నిరుద్యోగ ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు సమస్య లు తెలిసిన వ్యక్తిగా విద్యా రంగ సంస్థల నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను ఆశీర్వదించి మండలికి పంపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు... ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలతో పాటు.. మినిమం బేసిక్ శాలరీ అమలకు కృషి చేస్తారని పేర్కొన్నారు...ఐటిఐ మొదటి సంవత్సరం పూర్తిచేయనుకున్న విద్యార్థులను నేరుగా రెండవ సంవత్సరం లోకి పోలిటెక్నీక్ లో అనుమతివ్వాలనే డిమాండ్ ఉందని, ఐటిఐ విద్యార్థులకు (సిబిటి) కంప్యూటర్ బేస్ డ్ టెస్ట్ బదులు (పి పి టి ) పెన్ పేపర్ టెస్ట్ కు అనుమర్తించాలని డిమాండ్ ఉంది వారి సమస్యలు పరిష్కరించుకోడానికి కృషి చేస్తామని అన్నారు.. ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన సకాలంలో పెంచేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.. పట్టభద్రులకు మోసటగా నిలవాలని సంకల్పంతో రానున్న పొట్టపతులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు... తెలంగాణ విద్యారంగంలో క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ తెలంగాణ విద్యా రంగాన్ని అగ్రగముగా నిలిపానని,. ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతోపాటు.. తన సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉపాధ్యాయులకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.. ఆంధ్ర కార్పొరేట్ కళాశాలలకు దీటు ఐఐటి, లో అద్భుత ఫలితాలు సాధించాలని గుర్తు చేశారు .. కొన్ని లక్షల మంది విద్యార్థులను ఇంజనీర్లుగా డాక్టర్లుగా తీర్చిదిద్దామని.. ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న విద్యావంతుడైన తనను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ కోరారు.. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే ప్రభుత్వ వేతనాన్ని నిరుపేద విద్యార్థులు,ఉద్యోగుల అవసరాల కోసం ఒక నిధి ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి విచ్చిస్తానని వెల్లడించారు.. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో లైబ్రరీలు స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య నిర్మూలనకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు... 317 జీవో ద్వారా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.

## అక్బర్ పేట భూంపల్లి మండలం ను పూర్తిస్థాయి మండలం గా ప్రకటించిన సందర్భంగా

**దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు**
**తెలియజేసిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**
**అక్బర్ పేట భూంపల్లి మండలానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జీవో నెంబర్ 67 ద్వారా పూర్తిస్థాయి మండలముగా ప్రకటించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు**
**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**



అక్బర్ పేట భూంపల్లి మండలం, నవంబర్,27,(నగరనిజం): కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ(సీతక్క) , జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ , జిల్లా మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ , దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మండల ప్రజల తరఫున, కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ మూడు సంవత్సరాలలో కేవలం కేవలం అక్బర్ పేట భూంపల్లి మండలానికి ఎమ్మార్వో ఆఫీసు కార్యాలయాన్ని ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నదని తెలిపారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 11 నెలలలో జీవో నెంబర్ 67 ద్వారా మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సంపూర్ణ మండలం గా ప్రకటించింది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండల వ్యవసాయ అధికారిని నియమించడం జరిగిందని, అలాగే మండల విద్యాధికారిని నియమించడం జరిగిందని, ఇప్పుడు జీవో నెంబర్ 67 ద్వారా అక్బర్ పేట భూంపల్లి మండలాన్ని సంపూర్ణ మండలంగా ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందని తెలియజేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారు,మంత్రులు మరియు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి సహకారంతో మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని, మండలాన్ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి సహకారంతో మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోణపురం బాలు యాదవ్, బేగంపేట తాజా మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, కోరంధ రవీందర్ రెడ్డి, బత్తె వెంకటేశం, పాతూరి శ్రీనివాస్ గౌడ్, పోతారం ముత్యాలు, మహమ్మద్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



గజ్వేల్ మండలం, నవంబర్,27,(నగరనిజం): శ్రీ గిరిపల్లి గ్రామానికి చెందిన పాండవుల శ్రీకాంత్ బాలరాజు బుధవారం నాడు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి చేతుల మీదుగా 27000/- సీఎం ఆర్ ఎఫ్ చెక్కును బాధితుడు శ్రీకాంత్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంతన్న గారి రవీందర్ రెడ్డి ,మరియు పాండవుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రైతులు వ్యతిరేకించే ప్రాజెక్టులు చేపట్టి.. ఇప్పుడు నానా యాగీ చేస్తున్నారు

**కేటీఆర్ కి సిగ్గు ఉండాలి..దిలవర్ పూర్ ఇథనాల్ కంపనీ కి అనుమతి టీఆర్ఎస్ హాయంలోనే వచ్చింది**
**ఇకనైనా దబుల్బాజీ పనులు టీఆర్ఎస్ నేతలు మానుకోవాలి.**
**బిఆర్ఎస్ పై మండిపడ్డ టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



హైదరాబాద్ నవంబర్ 27 (నగరనిజం న్యూస్ ) రైతులు వ్యతిరేకించే ప్రాజెక్టులు చెపట్టి.. ఇప్పుడు నానా యాగీ చేస్తున్నారని బిఆర్ఎస్ పై టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండి పడ్డారు.బుదవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక కార్యక్రమాలు చేయడమే కాకుండా..రైతులు వ్యతిరేకించే ప్రాజెక్టులు చెప్పట్టి.. ఇప్పుడు నానా యాగీ చేస్తున్నారు.నిర్మల్ జిల్లా దిలవర్ పూర్ ఇథనాల్ కంపనీ కి అనుమతి 7 జులై 2023 లో టీఆర్ఎస్ హాయంలో వచ్చింది.మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ కుమారుడు తలసాని సాయి కిరణ్ యాదవ్ డైరెక్టర్ గా ఉన్న కంపనీ కి కేసిఆర్ అనుమతి ఇచ్చాడు.డిజాస్టర్ రెస్పాన్స్ డిపార్ట్ మెంట్ పర్మిషన్ ఇచ్చింది.18.351 నీళ్ళు వాడుకోవడానికి పర్మిషన్ ఇచ్చారుఇథనల్ కంపానికి అనుమతులు ఇచ్చింది మీ ప్రభుత్వం..కాదా అని ప్రశ్నించారు.. ఇప్పుడు అక్కడికి వెళ్లి ఆందోళన చేస్తున్నారు..బట్ట కాల్చి మీద వేస్తున్నారు.రాష్ట్రంలో రైతులను ముంచింది మీరే.ఏ ముఖం పెట్టుకొని రైతులను రెచ్చ గొడుతున్నాడుఎట్లా అనుమతులు ఇచ్చారు అని దిలవర్ పూర్ రైతులు బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించాలి.ఆ ఊరుకి వెళ్లి చర్చిద్దాం రండిరైతు వ్యతిరేకి ప్రభుత్వం బీజేపీ కి ఓటు వేసింది మీరు కదా..మహేశ్వర్ రెడ్డి అక్కడ ఏం చేస్తున్నట్లు.కంపనీ పెట్టింది టీఆర్ఎస్ నాయకుడు.. పర్మిషన్ ఇచ్చింది కేటీఆర్,కేసిఆర్ లు.కాంగ్రెస్ కి ఏం సంబంధం.ఇలాంటి దబుల్బాజీ పనులు టీఆర్ఎస్ నేతలు మానుకోవాలి.కేటీఆర్ కి సిగ్గు ఉండాలి.. ఈ అనుమతులు ఇచ్చింది ఎవరుఇథనల్ కంపనీ కేటీఆర్ ప్రాజెక్టు.రైతులను రెచ్చగొట్టి.. ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు.ఇథనల్ కంపనీ విషయంలో పూర్వ పరాలు పరిశీలించి.. నిర్ణయం తీసుకుంటాం

# తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారింది

**తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్ లా మారింది.**
**డిమాలిషన్ మ్యాన్ గా రేవంత్ రెడ్డి మారారు**
**రాష్ట్రంలో రోజుకు నాలుగిండ్లు కూల్చనిదే ఆయన నిద్రపోడు.**
**తెలంగాణలో అబద్ధపు హామీల పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది**
**రైతు భరోసా కింద రూ. 15 వేలు దేవుడెరుగు. ఉన్న రూ. 10 వేల రైతుబంధు ఊసేలేదు.**
**తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరిస్థితి దారుణంగా మారింది. కనీసం భూమి వైపు చూసేందుకు ప్రజలకు ధైర్యం చాలట్లేదు**
**కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఊపర్ శేర్వానీ-అందర్ పరేషానీ..**
**భరోసా కింద రూ. 15 వేలు దేవుడెరుగు. ఉన్న రూ. 10 వేల రైతుబంధు ఊసేలేదు**
**తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రానున్నది బిజెపి ప్రభుత్వమే.**
**మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్**




హైదరాబాద్ నవంబర్ 27 (నగరనిజం న్యూస్ )తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారిందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుదవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామిక ప్రభుత్వం వస్తుందని ఆశించిన ప్రజలకు.. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారిందన్నారు.మార్పు రావాలి.. కాంగ్రెస్ రావాలనే అబద్ధపు నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెట్టింది. తీరా అధికారంలోకి వచ్చాక ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి అగ్నిగుండంలో పడ్డట్లు మారిందన్నారు.కాంగ్రెస్ పార్టీ గతంలో మోసపూరిత, అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వంలోకి వచ్చింది.హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో అబద్ధపు హామీల పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది.కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించింది. దేవుళ్ల మీద ప్రమాణం చేసి మరీ కాంగ్రెస్ నాయకులు 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నరు.మహాలక్ష్మి కింద మహిళలకు రూ. 2500 జాడలేదు.రూ. 500 గ్యాస్ సిలిండర్ అడిగే దిక్కులేదు.ఉచిత బస్సు ప్రయాణం అరకొరగా నడిచినా ఆ భారమంతా మోసేది ఆర్టీసీ కార్పొరేషనే నన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 3 వేల కోట్ల రూపాయలు ఆర్టీసీకి బకాయిపడింది.రైతు భరోసా కింద రూ. 15 వేలు దేవుడెరుగు. ఉన్న రూ. 10 వేల రైతుబంధు ఊసేలేదు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నిధులు తప్పితే.. తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా లేదు.. రైతుబంధు ఊసులేదు.కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు దిక్కులేదు.గృహజ్యోతి కింద ఉచిత కరెంటు పేరుకు మాత్రమే.. మధ్యతరగతి ప్రజలు కరెంటు బిల్లుల మోతతో ఇబ్బంది పడుతున్న పరిస్థితి.రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ అన్నారు.. రాష్ట్రంలో ఇంకా 30 శాతం మేర కూడా రుణమాఫీ పూర్తికాలేదు.చేయూత కింద వృద్ధులు, వితంతువులకు రూ. 4 వేల చొప్పున పెన్షన్ అమలు కాలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో నేడు తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరిస్థితి దారుణంగా మారింది. కనీసం భూమి వైపు చూసేందుకు ప్రజలకు ధైర్యం చాలట్లేదు.తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్ లా మారింది. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరు.డిమాలిషన్ మ్యాన్ గా రేవంత్ రెడ్డి మారారు. రాష్ట్రంలో రోజుకు నాలుగిండ్లు కూల్చనిదే ఆయన నిద్రపోడు.పార్లమెంటు ఎన్నికల తర్వాత 4 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.హర్యానాలో 50 శాతం పైగా ఓట్లతో బిజెపి గెలిచింది. మహారాష్ట్రలో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అందని విధంగా స్వతహాగా 134 సీట్లు సాధించి, విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.జార?ండ్, జమ్ము కశ్మీర్ లోనూ బిజెపి ఓటుశాతం మెరుగుడింది.4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని కలిపి స్వతహాగా కాంగ్రెస్ పార్టీకి 50 సీట్లు కూడా దాటలేదు.కాంగ్రెస్ పార్టీపై, రాహుల్ గాంధీ పట్ల ప్రజల విశ్వాసం పోయింది.కాంగ్రెస్ పార్టీ ఉచిత పథకాల ప్రకటనలన్నీ ఉత్తర ప్రగల్భాలే అని ప్రజలు తిరస్కరించారు.తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రానున్నది బిజెపి ప్రభుత్వమే.బిజెపి ప్రజలకు చెప్పిందే చేస్తుంది.. చేసేదే చెప్తుందని నిరూపితమైంది.భారతీయ జనతా పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.డిసెంబరు 15లో కులగణన పూర్తిచేసి జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం మేర బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశేశారు..మూసీ ప్రక్షాళన జరగాల్సిందే. కాని నిబద్ధతతో వ్యర్థాలను మళ్లించేలా శుద్ధీకరణ పూర్తిచేయాలి. నిర్వాసితులకు సరైన న్యాయం చేసి మూసీ ప్రక్షాళన-సుందరీకరణ చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఊపర్ శేర్వానీ-అందర్ పరేషానీ అన్నట్లుగా ఉందన్నారు.ఈ సందర్బంగా డిమాలిషన్ మ్యాన్ గా మారిన రేవంత్ రెడ్డి పోస్టర్ ను విడుదల చేసారు.

# మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను మానుకోవాలి



**ఐఎఫ్టియు .శ్రామిక స్పందన లిఏ.ఐ.కె.ఎం. ఎస్ - ఐ.ఎఫ్.టీ. యూ సంఘాల ఆధ్వర్యంలో**
**నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం**

నిర్మల్ నవంబర్ 27 (నగరనిజం న్యూస్ ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఐఎఫ్టియు .శ్రామిక స్పందన లిఏ.ఐ.కె.ఎం. ఎస్ - ఐ.ఎఫ్.టీ. యూ సంఘాల ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు శ్రామిక స్పందన రాష్ట్ర అధ్యక్షులు ఎస్ సుధాకర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కే రాజన్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజు రైతు సంఘం జిల్లా కార్యదర్శి నూతన్ కుమార్ పాల్గొని .మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల మూలంగా దేశ ప్రజలు, రైతులు,కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని మండి పడ్డారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం, కార్మిక హక్కులను కాలరాస్తూన్నారని అన్నారు. అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం తీసుకురావాలని అన్నారు. కార్పొరేట్ శక్తుల, బహుళజాతి సంస్థలపై ఉన్న ప్రేమ దేశ ప్రజలపై మోడీ ప్రభుత్వానికి లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. మోటార్ రంగ కార్మికులకు 12 వేల ఆర్థిక సహాయం, రైతు రుణమాఫీ, ఫించన్ల పెంపు, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం లాంటి హామీలు నీటి బుడగలు గానే మిగిలాయని ఎద్దేవా చేశారు. రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ లగచర్ల లాంటి ప్రాంతాల్లో ఫార్మా కంపెనీల కు రైతు సాగు భూములను బలవంతంగా గుంజుకుంటుందని, ప్రశ్నించిన రైతులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తోందని అన్నారు. అన్ని రకాల రైతు పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు 600 రూ,,లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో భారత రైతు కూలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సయ్యద్ మహమూద్ అదిలాబాద్ జిల్లా కార్యదర్శి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# 6 మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ

**ఇందిరమ్మ రాజ్యమంటే.. బీర్లు అమ్ముకోవడం.. భూములు అమ్ముకోవడం..**
**కూలగొట్టడం.. కొల్లగొట్టడం. దోచుకోవడం.. దాచుకోవడమే..**
**కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధమా**
**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ సవాల్**



హైదరాబాద్ నవంబర్ 27 (నగరనిజం న్యూస్ )తెలంగాణ రాష్ట్రంలో పాలన-పరిపాలన తీరులో కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీది ఒకే పంథా కొనసాగిస్తూ, కేవలం ప్రజలను నమ్మించేందుకు విమర్శలు-ప్రతివిమర్శలకు పరిమితమవుతున్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో %ఖ-రూా%. వసూళ్లకు పాల్పడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం వసూళ్లు చేస్తోందంటూ ఆరోపణలు గుప్పించారు. రాహుల్ గాంధీకి ఎడమ కన్ను కేసీఆర్ అయితే.. కుడికన్ను రేవంత్ రెడ్డిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. నాడు మియాపూర్ భూముల వ్యవహారం, మూసీ సుందరీకరణ, ప్రాజెక్టులకు భూసేకరణ, పార్టీ ఫిరాయింపులు, డ్రగ్స్ కేసుల్లో విమర్శలకు మాత్రమే పరిమితమై, ప్రజలను మోసం చేసేలా బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు కాలం వెల్లదీస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఆలోచన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. అప్పుడు కేసీఆర్ ఫాంహౌస్ నుంచి పాలన చేస్తే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. ఆదానీకి సంబంధించిన డొనేషన్ ను తిరస్కరించామని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాన్ని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్ర ఖజానాతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడానికి కారకులైన కాంట్రాక్టర్ల నుంచి తీసుకున్న డొనేషన్లను రేవంత్ రెడ్డి ఎందుకు వాపస్ ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో చెరువులను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి కోట్లాది రూపాయల దండుకున్న ఆక్రమణదారులు, బిల్డర్ల నుంచి వచ్చిన విరాళాలను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా 6 మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ అసమర్థతను, వైఫల్యాల పాలనపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యమంటే.. బీర్లు అమ్ముకోవడం.. భూములు అమ్ముకోవడం. కూలగొట్టడం.. కొల్లగొట్టడం. దోచుకోవడం.. దాచుకోవడమేనంటూ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధమా అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు ఒకరినొకరు విమర్శించుకుంటూ, ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు.మేమే అధికార పార్టీ అన్నట్లుగా కాంగ్రెస్.. మేమే ప్రతిపక్ష పార్టీ అన్నట్లుగా బీఆర్ఎస్ నాయకులు ఒకరికొకరు విమర్శించుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ తొలి ఏడాది పరిపాలించిన తీరు, తీసుకున్న నిర్ణయాలు, చేస్తున్న పనులు.. గత బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది చేసిన పనులు, నిర్వహణ అంశాలు పరిశీలిస్తే.. బీఆర్ఎస్ అడుగుల్లో, ఆలోచనల్లోనే కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తున్నట్లుగా ప్రతి సంఘటనలో కనపడుతున్నదన్నారు..నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం సకల జనుల సర్వే చేస్తే...నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన అంటున్నది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కాంగ్రెస్ నాయకుల అక్రమాలపై విచారణ జరిపించి, దోషులను జైలుకు తరలిస్తామని చెప్పింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో జరిగిన పోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దోషులను వదలిపెట్టేది లేదంటూ ప్రకటించారన్నారు..ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అక్రమాల్లో దొంగలను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని గత సీఎం కేసీఆర్ ప్రకటిస్తే.. కాళేశ్వరం కుంగింది.. కారకులెవ్వరో తెలిసింది.. కాంట్రాక్టర్లను వదలిపెట్టం.. విచారణ జరిపించి మంత్రులు, ముఖ్యమంత్రులెవ్వరినైనా వదిలిపెట్టమని రేవంత్ రెడ్డి మాట్లాడారు.డ్రగ్స్ మాఫియా, మియాపూర్ భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరును ప్రదర్శిస్తున్నది. డ్రగ్స్ కేసు, మియాపూర్ భూముల వ్యవహారం, ఓటుకు నోటు కేసుతో సహా అనేక కేసుల్లో విచారణ సంఘాలు నత్తనడకన నడుస్తూ కాలం వెల్లదీస్తూ దాటవేసే ధోరణిలో వెళు న్నాయి.రాష్ట్రంలో అప్పులు చేస్తూ ప్రభుత్వాన్ని నడిపించిన కేసీఆర్ పంథాలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారని విమర్శించారు..నాడు కేసీఆర్.. మూసీ సుందరీకరణ చేసి.. ట్యాంక్ బండ్ ను కొబ్బరినీళ్లలా నింపుతామంటే.. నేడు రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన చేస్తామంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, టీడీపీ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఫిరాయించి, కాంగ్రెస్ గుర్తుపై ఎంపీ టిక్కెట్ ఇచ్చింది. పాలన-పరిపాలన పరంగా చూస్తే మొత్తంగా బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలది ఒకే పంథా.అయితే, బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీ ఒకరినొకరు విమర్శించుకుంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాయి.గతంలో లక్ష రూపాయల మేరకు రుణమాఫీ చేస్తామని బీఆర్ఎస్ పార్టీ చెబితే.. రూ. 2 లక్షల రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి ఒట్టు మీద ఒట్టుపెట్టి గట్టెక్కేలా వ్యవహారం నడిపారు.రాష్ట్రంలో ఒక్క గ్రామంలో అయినా కనీసం ఒక్క రైతుకైనా బ్యాంకు నుంచి రుణవిముక్తుడు అయ్యాడని ప్రకటించిన దాఖలాలు లేవు. ప్రజల నుంచి భూసేకరణ విషయంలో బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలది ఒకే తీరు.ఆదానీకి సంబంధించిన డొనేషన్ ను తిరస్కరించామని రేవంత్ రెడ్డి చెబుతుంటే.. ఒప్పందాల గురించి బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి.తెలంగాణ ఖజానాతో నిర్మించిన కాళేశ్వరం కుంగడానికి కారకులైన కాంట్రాక్టర్ల నుంచి తీసుకున్న డొనేషన్లను రేవంత్ రెడ్డి ఎందుకు వాపస్ ఇవ్వలేదు..?చెరువులను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి కోట్లాది రూపాయల దండుకున్న ఆక్రమణదారులు, బిల్డర్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇచ్చిన డొనేషన్లను తిరిగి ఎందుకు ఇవ్వలేదు..?కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విషపూరిత ఆహారం తిని వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే లేడు.కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలు, కుట్రలను ఎండగడుతాం. కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీల బండారాన్ని బట్టబయలు చేస్తాం.6 మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెలిబుచ్చుదామనుకుంటే వదిలిపెట్టే ప్రసక్తేలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పాలన- పనితీరుపై బహిరంగ చర్చకు సిద్ధమా..? స్పష్టం చేయాలని ప్రబాకర్ డిమాండ్ చేసారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ యువజన విద్యార్థి సంఘం అధ్యక్షులుగా విజయ్ కుమార్



హైదరాబాద్ నవంబర్ 27 (నగరనిజం న్యూస్ ) నేటి విద్యార్థులే రేపటి దేశ దివిటీలని విద్యార్థులు వారి హక్కుల కోసం పోరాటాలు చేస్తూ విద్యపై దృష్టి పెట్టాలని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపు నిచ్చారు. బుదవారం బీసీ భవన్ లో తెలంగాణ బీసీ యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్ది శంకు యాదవ్ నేతృత్వంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ యువజన విద్యార్థి సంఘం అధ్యక్షులు గా కే.విజయ్ కుమార్ ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ తనపై గల నమ్మకం తో తనకు ఉమ్మడి నల్లగొండ జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులుగా నియమించినదుకు ఆర్. కృష్ణయ్య ఉద్యమాధి పాదాభి వందనాలు తెలియజేసారు.ఎందుకు సహకరించిన తెలంగాణ బీసీ యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్ది శంకు యాదవ్ కు కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో.. సాయితేజ, రవికుమార్, రఘు, శేషి, శ్రవణ్, నవీన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కూనూరుపల్లి మండలాన్ని మండల ప్రజా పరిషత్‌గా నియామకం



కుకునూరు పల్లి మండలం, నవంబర్,27,(నగరనిజం): మండల కేంద్రంలోపూర్తిస్థాయిలో ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ(సీతక్క) , జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ , జిల్లా మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ , కుకునూరుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మండల ప్రజల తరఫున, కాంగ్రెస్ పార్టీ తరఫున, సంబరాలు జరుపుకొని కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసిలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# హాస్టల్స్ స్కూల్స్‌లో ఆరోగ్య శిబిరాలు

**శీతాకాలంలో వచ్చే వ్యాధులపై హాస్టల్ సిబ్బందికి విద్యార్థులకు అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం :జిల్లా లోని ప్రభుత్వ హాస్టల్స్, స్కూల్స్ లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య టెస్టు లు చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారము జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయమును పరిశీలించారు. వైద్య అధికారులతో మాట్లాడుతూ శీత కాలంలో వచ్చే వ్యాదులపై హాస్టల్ సిభంది కి మరియు విద్యార్థులకు తగిన అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ హాస్టల్స్ మరియు పాటశాలలో విద్యార్థులు ఆరోగ్య స్థితి గతులను పరిశీలించి అవసరమైన వారికీ చికిత్స నిస్తూ అవగాహనా కలిపించాలని అన్నారు. మందులు అందుబాటులో ఉంచాలని , జిల్లాలో ఉండే అన్ని స్కూల్స్ లో ఉండే విద్యార్థులకు శీతాకాలం దగ్గు జలుబు, జ్వరము వచ్చే అవకాశమున్నందున విద్యార్థులకు ఆరోగ్య టెస్ట్ లు చేయాలనీ ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య వైద్యాదికారి వెంకట రవణ, డిప్యుటీ డి ఏం అండ్ ఎచ్ ఓ జీవ రాజు తదితరులు ఉన్నారు.

# అమిస్తాపూర్‌లో రైతు పండుగ

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం :మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ గ్రామములో రైతు పండుగ జరపబడుతుంది . ఇందు నిమిత్తము వికారాబాద్ జిల్లా లో నున్న అన్ని మండలాల నుండి మొత్తము 1200 మంది రైతులు 24 బస్సులలో ఈ రైతు పండుగ కార్యక్రమానికి హాజరు కానున్నారు.రైతు రుణమాఫీ కింద మూడు విడతలలో ఇప్పటివరకు మొత్తము 90,618 మంది రైతులకు 751.74 కోట్ల రూపాయలు మాఫీ చేయ బడడము జరిగింది.మొత్తము 112 దొడ్డు రకం వరి ధాన్య సేకరణ కేంద్రాల మరియు 19 సన్న రకము వరి ధాన్య సేకరణ కేంద్రాలు లో ఇప్పటివరకు ఈ జిల్లాలో మెట్రిక్ టన్నుల ధాన్యము సేకరించబడింది మొత్తము 112 దొడ్డు రకం వరి ధాన్య సేకరణ కేంద్రాలలో మరియు 19 సన్న రకం వరి ధాన్య సేకరణ కేంద్రాలు లో ఇప్పటివరకు ఈ జిల్లాలో 43189.60 మెట్రిక్ టన్నుల ధాన్యము సేకరించబడిందని ఆయన తెలియజేశారు.

# ఉరివేసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని సిపిఆర్ చేసి కాపాడిన జగదేవపూర్ కానిస్టేబుల్ లింగం






జగదేవపూర్ మండలం , నవంబర్,27,(నగర నిజం): కేంద్రంలో వంటేరు సందీప్ రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి, వయస్సు 32 సంవత్సరాలు, వృత్తి వ్యాపారం, నివాసం జగదేవపూర్ అతను ఆర్థిక సమస్యలతో నిన్న ఉదయం 11 గంటల సమయంలో ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై జగదేవపూర్ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ లింగం వెంటనే సమాచారం అందుకొని లొకేషన్ ద్వారా అతని ఇంటికి వెళ్లి ఇంటి డోరు పగలగొట్టి ఉరి నుండి కిందికి దించి అతను అపస్మారక స్థితిలో ఉండగా వెంటనే సిపిఆర్ చేసి స్పృహ రాగానే గజ్వేల్ ఆసుపత్రికి వారి బంధువులతో కలిసి పంపించడం జరిగింది. అక్కడ ప్రథమ చికిత్స చేసి తదుపరి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం సందీప్ రెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉంది. లింగం కానిస్టేబుల్ సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడినందుకు సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ మేడమ్ గారు, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, గారు కానిస్టేబుల్ లింగమును అభినందించారు.త్వరలో పోలీస్ కమిషనర్ మేడం గారి చేతుల మీదుగా రివార్డు అందజేయడం జరుగుతుందని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎస్ఆర్ఎస్ యువసేన ఆధ్వర్యంలో ఉచిత కరాటి క్లాసులు

**60 మంది విద్యార్థులకు కరాటి క్లాస్ డ్రెస్సులు పంపిణీ చేసిన రామాంజనేయులు**



నవంబర్ 27(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయ పల్లి గ్రామంలో గత కొంతకాలంగా ఎస్ఆర్ఎస్ యువసేన పేరుతో సక్కెరి రామాంజనేయులు అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు.దీనిలో భాగంగా వెంకటాయపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కరాటి క్లాసులు నేర్పిస్తున్నారు.బుధవారం రోజు కరాటి నేర్చుకునే 60 మంది విద్యార్థులకు ఉచితంగా డ్రెస్సులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎస్ యువజన సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి

**ప్రజలకు పోలీస్ అధికారులు అందుబాటులో ఉండాలి**

**డైల్ 100 కాల్స్ పైన నిర్లక్ష్యం చేస్తే కఠినమైనా చర్యలు.**

**జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం : ప్రజలకు ఎల్లప్పుడూ పోలీస్ అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి బుధవారం నాడు జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు పోలీస్ అధికారులు పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలని ఎస్పీ అధికారులకు సూచించారు.కేసులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి కంప్లైంట్ తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని . ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. సీసీటీవీ ల పైన ప్రజలలో అవగాహనా పెంచి, సీసీటీవీ ల ఏర్పాటుకు తోడ్పడాలన్నారు. ఇ ప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ ల పైన ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. డైల్ 100 ద్వారా వచ్చే పిర్యాదుల పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యం వాయించకూడదని అధికారులకు సూచించారు . నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వర్టికల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలాని, పోలీస్ వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్ లు చేసి మంచి కండిషన్ లో పెట్టుకోవాలని జిల్లా ఎస్పీ అధికారులకు తెలియజేయడం జరిగింది.అనంతరం జిల్లా ఎస్పీ గారు కేసులకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి గారు, పరిగి, వికారాబాద్, తాండూర్ మరియి అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, లు,ఇన్స్పెక్టర్ లు, లు,లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్





షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం నందిగామ మండల పరిధిలోని మేక గూడ గ్రామంలో టిఆర్ఎస్ నాయకుడు మేక గూడ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ గోవు చెన్నయ్య గారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఎలగనమోని అంజయ్య యాదవ్ , టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, ఎమ్మెసత్యనారాయణ, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, చేగుర్ మాజీ సింగిల్ నుండి చైర్మన్ విట్టల్, నందిగామ సింగల్ విండో వైస్ చైర్మన్ జంగా రజినీకాంత్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నోముల పద్మా రెడ్డి, తుమ్మల జగన్ యాదవ్ , వివిధ గ్రామాల సర్పంచులు. బిఆర్ఎస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి: ధర్మ స్టూడెంట్ యూనియన్



ఉస్మానియా యూనివర్సిటీ నవంబర్ 27 (నగర నిజం) రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల్లో సంక్షేమ హాస్టల్లో అన్నం తిని మరణిస్తున్నది ప్రపంచంలో ఎక్కడా లేదని తెలంగాణా లోనే అత్యధికం అని, నారాయణపేట జిల్లాలో కలుషిత ఆహారం తిని, సంగారెడ్డి, నల్గొండ జిల్లాలో విద్యార్థులు పాముకాటుకు గురై ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా పరిషత్ స్కూల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురై, మరణిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం విద్యార్థుల మరణాల పట్ల స్పందించకుండా విజయోత్సవాలు జరపడం సిగ్గుచేటని ఇది విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఆదిలాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని 4 రోజులుగా మృత్యువుతో పోరాడి నిన్న మరణించిన శైలజ మృతిపై ప్రభుత్వం స్పందించి వారి కుటుంబానికి న్యాయం చేయాలని అదేవిధంగా గత 11 నెలలుగా చనిపోయిన విద్యార్థుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం మరియు 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ధర్మ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ మేరిగ, సైదాబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా నారాయణ శ్రీచైతన్య ప్రైవేట్ విద్యాసంస్థల్లో మరణించిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరంతర పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్యూ రాష్ట్ర కోకన్వీనర్ లింగయ్య, ఓయూ ఇన్చార్జ్ మొగిలిపాక శివ, ఆర్ట్స్ కాలేజ్ ఇంచార్జ్ లు నిఖిల్,మల్లేష్ మరియు సైన్స్ కాలేజ్ ప్రెసిడెంట్ అశోక్, దుర్గారావు ,ప్రఫుల్, కృష్ణ లు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పగిడాల శ్రీనివాస్



కొల్లాపూర్ నవంబర్ 27 (నగరనిజం ప్రతినిధి ఎర్రంనాగేంద్రం )కల్వకోల్ గ్రామంలోని పెబ్బేటి వారి రేణుక ఎల్లమ్మ తల్లి ఏడు రోజుల ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్. గ్రామంలోని పెబ్బేటి రేణుక ఎల్లమ్మ తల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుల బంధువుల ఇంటింటికీ తిరుగుతూ వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకుంటూ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి నీ మనస్పూర్తిగా కోరుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యకారుల అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, ప్రొఫెసర్ పెబ్బేటి మల్లికార్జున్, పెద్దకొత్తపల్లి మత్స్యసహకార సొసైటి అధ్యక్షుడు ఎల్లయ్య, గంద్రావుపల్లి సొసైటీ బాబు, కల్వకొల్ సొసైటీ ఉపాధ్యక్షుడు మల్లేష్, గువ్వల పెద్దయ్య, గోల వెంకటయ్య, పుట్ట రాముడు, గడ్డి గోపుల శివ, ధర్గష్, నాగరాజు, నర్సాయిపల్లి ఆంజనేయులు, భయ్య నాగరాజు, ఎల్లయ్య, గోవర్ధనగిరి, వేన్నచర్ల సలేశ్వరం, గణ్యగుల చైర్మన్, మహేష్, దర్గేష్, నరసింహ, శివ, మల్లేష్, ఎల్ఐసి నరసింహ,గువ్వల పెద్దయ్య,గడ్డి స్వామి, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే



నగర నిజం రిపోర్ట్ శ్రీను నవంబర్ 27 రాయికోడ్ మండల కేంద్రంలోని ప్రవేట్ పంక్షన్ హల్ లో జరిగిన రాయికోడ్ మండల మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సోదరుడు సంగీతా అనిల్ రెడ్డి గారి కుమార్తె మేఘనా రెడ్డి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి. నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాజీ సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల అధ్యక్షులు ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు


# నిజమాబాద్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన వనపర్తి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్



కొల్లాపూర్ నవంబర్ 27 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండల కేంద్రంలోని నిజామాబాద్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం ను మధ్య దళారుల అమ్మి మోసపోవద్దని వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ అన్నారు. సోమవారం పానుగల్ మండలంలోని నిజామాబాద్ గ్రామంలో సింగల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం సన్నరకం కు రూ. 500 బోనస్ ఇస్తుండడం తో రైతుకు అదనంగా ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజ వర్ధన్, సీఈఓ భాస్కర్ గౌడ్, ఏ ఈ ఓ శైలజ, మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి. మాజీ జడ్పీటీసీ కేతేపల్లి రవి, మాజీ సర్పంచ్ జయరాములు సాగర్, నాయకులు పుల్లారావు, రామ్ చందర్, నరేందర్ గౌడ్ గ్రామ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గణేష్. రైతులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్



నగర నిజం రిపోర్ట్ శ్రీను నవంబర్ 27 రాయికోడ్ మండల కేంద్రంలోని ప్రవేట్ పంక్షన్ హాల్ లో జరిగిన రాయికోడ్ మండల మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సోదరుడు సంగీతా అనిల్ రెడ్డి గారి కుమార్తె మేఘనా రెడ్డి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి. నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హజరై చిన్నారిని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులుశివకాంత్ పటేల్, సంగమేష్ పటేల్, మహాలింగ్ పటేల్, పండు చారి, సాయి చరణ్, కాలేద్, నందు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు

## షాద్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భారీ విరాళం పెంజర్ల గ్రామానికి చెందిన మామిడి యుగంధర్ రెడ్డి 25 లక్ష రూపాయల సాయం



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం షాద్ నగర్ పట్టణంలో నూతనంగా నిర్మించబోతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం కోసం దాతల సహకారం భారీ విరాళాలతో ముందుకు సాగుతోంది. కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పిలుపుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్తూర్ పెంజర్ల గ్రామానికి చెందిన మామిడి యూగందర్ రెడ్డి 25 లక్షలు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కి చెక్ రూపంలో అందజేశారు. కళాశాల భవన నిర్మాణం కోసం సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాశి నాథ్ రెడ్డి, కట్ట వెంకటేష్ గౌడ్, ఎస్ బి పల్లి లింగారం సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ముద్దాపూర్ పెద్దమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట , కళ్యాణ మహోత్సవ కార్యక్రమం

**ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో**



కుకునూరు పల్లి మండలం, నవంబర్,27,(నగరనిజం): ముద్దాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా హెూమ కార్యక్రమం, ధాన్య నివాసం, పుష్పార్చన, కళ్యాణ మహోత్సవం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముద్దాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు, ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూం శ్రీకాంత్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రిప్పల స్వామి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్ ముదిరాజ్, అర్జున్ కుమార్ రెడ్డి, హనుమంత రెడ్డి, ఆర్ ఏసు, సతీష్, తదితరులు పాల్గొన్నారు

# ఆర్డిఓ ఎస్సీ కళాశాల బాలుర వసతిగృహం ఆకస్మిక తనిఖీ



జహీరాబాద్ నగర నిజం రిపోర్ట్ శ్రీను నవంబర్ 27 జహీరాబాద్ ఆర్డీవో రామ్ రెడ్డి ఎస్సీ కళాశాలబాలుర వసతి గృహాన్ని అస్మికంగా తనిఖీ చేశారు. వసతి వసతి గృహ పరిసరాలను, వంటగదిని,సామాగ్రి గదిని మరియు మరుగుదొడ్లను పరిశీలించినారు. సామాగ్రి గది యందు విద్యార్థులకు అందజేస్తున్న భోజన సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న అన్నం పప్పు కూరగాయలు గుడ్లు మరియు మజ్జిగ యొక్క నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు నివసిస్తున్న ప్రతి గదిని సందర్శించి రూమ్లలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వసతి గృహం యందు వర్షాకాలంలో రూఫ్ లీకేజ్ గురించి విద్యార్థులు తెలియజేయడం జరిగింది. వసతి గృహం యందు రిపేర్లకు కావలసిన ఎస్టిమేషన్ గురించి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిస్తానని తెలియజేయడం జరిగింది.అనంతరం విద్యార్థులు ఆరోగ్యం గురించి మాట్లాడుతూ వైద్య పరీక్షలు నెలవారీగా జరుగుతున్నాయా లేదు తెలుసుకోవడం జరిగింది. అనంతరం వసతి గృహ సంక్షేమ అధికారి కృష్ణవంశీ మరియు వసతి గృహ వంట సిబ్బందితో మాట్లాడి పిల్లలకు వండే ఆహారాన్ని పూర్తి పరిశుభ్ర వాతావరణంలో వండి, వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు అందజేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.

## జావిద్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ యువనాయకుడు షేక్ సోహెల్



ఝరాసంగం మండలం నగర నిజం 27నవంబర్ నగర నిజం రిపోర్ట్ శ్రీను సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ యువనాయకుడు తుమ్మలపల్లి షేక్ సోహెల్ పాల్గొన్నారు .తుమ్మనపల్లి గ్రామానికి చెందిన జావిద్ పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ యువనాయకుడు షేక్ సోహెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మన పల్లి నాయకులు గ్రామ ప్రజలు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరికలు



కొల్లాపూర్ నవంబర్ 27 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కొల్లాపూర్ మంత్రి జూపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజా ప్రభుత్వంలో శాఖాపూర్ తండా గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకై తన వంతు తోడ్పాటు అందించడని రాష్ట్ర ఎక్సైజ్ మరియు సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన శాఖపూర్ తాండ భీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నేనావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో శాఖాపూర్ తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు నేనావత్ సహదేవుడు, నేనావత్ గోవిందు, అంగోత్ బిచ్చ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృత్యువాత





దేవరకద్ర నవంబర్ 27 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నియోజకవర్గ పరిధిలోని అడ్డాకులమండల కేంద్రంలో జాతీయ రహదారి పై రోడ్డు దాటుతున్న మహిళలను కారు ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో మహిళకు గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు హైదరాబాదు నుండి తిమ్మాయపల్లి గ్రామానికి బంధువుల ఇంటికి వచ్చిన బద్ది మల్లేశ్వరి (32), బద్ది శ్రీలత బస్సు కోసం అడ్డాకులకు వచ్చి రోడ్డు దాటుతుండగా హైదరాబాదు నుండి అనంతపూర్ వెళ్తున్న ఎపి02 ఎవి 9996 నెంబర్ గల కారు ఢీకొట్టడంతో బద్ది మల్లేశ్వరి (32) అక్కడక్కడ మృతి చెందినట్లు బద్ది శ్రీలతకు గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.

# డిసెంబర్ 3న తెలంగాణ యూత్‌డే

**యూత్ డే పోస్టర్ ఆవిష్కరణ**

**తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**టీజెఎస్ యూత్ జిల్లా కన్వీనర్ భట్టు రాజేందర్**



ఖమ్మం/నగర నిజం ప్రతినిది/ తెలంగాణా రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానానికి పాల్పడ్డ విద్యార్థి శ్రీకాంతాచారి మరణం వెలకట్టలేని త్యాగం. వారు ఆత్మ బలిదానం చేసుకున్న డిసెంబర్ 3 ను తెలంగాణ యూత్ డే గా తెలంగాణ జనసమితి రాష్ట్ర యువజన విభాగం పిలుపు మేరకు ఖమ్మంలో డిసెంబర్ 3 కు సంబంధించి పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజెఎస్ యూత్ జిల్లా కన్వీనర్ భట్టు రాజేందర్ మాట్లాడుతూ ఆత్మ బలిదానాల పునాదిపై ఏర్పడ్డ తెలంగాణాను గత పాలకులు 10 సంవత్సరాలుగా వారి ఆస్తులు పెంచుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడి తెలంగాణ నినాదమైన నిధులు నీళ్ళు నియామకాలు ప్రక్కన పెట్టి వారు వారి కుటుంబీకులు బంధువులు సంపాదించుకోడానికే తెలంగాణ సాధించుకున్నామని భ్రమలో ఉన్నారన్నారు.చావు నోట్లో తల పెట్టి తెలంగాణ సాధించాను అని చెప్పుకునే కేసిఆర్ కుటుంబములో కాని వారి బంధువులలో కాని ఏ ఒక్కరు ఆత్మ బలిదానానికి పాల్పడలేదని అలాంటి కేసిఆర్ మోసపూరిత వాగ్దానాలతో కాలం గడిపాడు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది.అధికారాన్ని కోల్పోయి బిఆర్ ఎస్ నేతలు అన్ను మిన్ను లేకుండా నిరాధారమైన ఆరోపణలతో మైండ్ గేమ్ ఆడుకుంటూ వాస్తవాలను వక్రీకరించి తమ చేతకాని తన్నీరు హరిప్రరావు కేటిఆర్ లు కల్లు త్రాగిన కోతుల్లాగా ఎగురు తున్నారని నిరుద్యోగులు వీరి దుశ్చర్యలను గమనిస్తున్నారని అధికారం కోల్పోయి ఇక ముందు అవకాశాలు రావని గమనించి అనునిత్యం గోబెల్ ప్రచారానికి పాల్పడడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రేవంత్ రెడ్డి పరిపాలన లోపాలు వుంటే ప్రతి పక్ష పార్టీగా సమర్ధవంతగా ఆ పాత్రను పోషించి పరిపాలన సజావుగా జరిగేటట్లు సలహాలు ఇస్తే ప్రజలు కూడా మిమ్ములను అభినందిస్తారు విమర్శలు అతిగా చేయడం మూలంగా మీ హెరీదాను దిగజార్చుకున్నారాని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించే సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగులకు 5 శాతం రిజర్వేషన్ సదుపాయం కల్పించాలని డిసెంబర్ 3న బషీర్ బాగ్ హైద్రాబాద్లో జరిగే యూత్ డే నాడు ప్రభుత్వం ప్రకటన ఆత్మ బలిదానానికి పాల్పడిన వారి ఆత్మ లకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిన పార్టీగా నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాతో పాటు జ్వాలా వెంకటేశ్వర్లు భూక్యా వెంకన్న యోగి త్రిపాఠి అఖిల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కేంద్రంలో దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఆవిష్కరణ





ఖమ్మం /నగర నిజం ప్రతినిది/ ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ నిర్వహణలో నిర్మిస్తున్న దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర ముఖ్య అతిథులుగా విచ్చేసిన అంతే తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ జనగామ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ బాల్దే మల్లేష్ కురుమ ఇద్దరు కలిసి సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి జిల్లా నుండి కేవలం 10,000/- రూపాయల పెట్టుబడి పెట్టే స్తోమత ఉన్న సబ్బండ వర్గాల ప్రజల నుండి 26 మందిని తీసుకొని దాదాపుగా వెయ్యి మందితో ఈ సినిమా నిర్మాణం చేపట్టడం ప్రపంచ సినీ చరిత్రలోనే ఒక సంచలనం అని అన్నారు. బల్దే మల్లేశం కురుమ మాట్లాడుతూ తెలంగాణ వీరుల చరిత్రలు ఇప్పటికైనా బయటికి రావాలని అన్నారు. జనగామ జిల్లాలో 26 మంది సహ నిర్మాతలతో కూడిన రెండవ వాల్ పోస్టర్ త్వరలోనే రిలీజ్ చేస్తున్నందుకు గర్వపడుతున్నాం అని అన్నారు. ఖమ్మం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఖమ్మం జిల్లా కేంద్రంలో రిలీజ్ కావడం ఖమ్మం జిల్లాకే గర్వకారణం అని అన్నారు. దొడ్డి కొమురయ్య సినిమా దర్శకుడు ఎం సేనాపతి మాట్లాడుతూ 1968 లో తెలంగాణ తొలి తర ఉద్యమం ఖమ్మంలో ప్రారంభం కావడం ఆ ఉద్యమం కాస్త తెలంగాణ వ్యాప్తంగా రగులుకోవడం ఆ తర్వాత పరిణామాలతో తెలంగాణ ఏర్పడడం మనందరి అదృష్టం అలాంటి ఖమ్మం గడ్డ నుండి దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ రిలీజ్ కావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని అన్నారు. అనంతరం మహనీయుల ఫోటోలతో ఖమ్మం కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తర్వాత జెడ్పి హాల్లో ఖమ్మం జిల్లా నుండి సబ్బండ వర్గాల నుండి సహ నిర్మాతలుగా చేరిన 26 మందికి దొడ్డి కొమరయ్య సినిమా టీం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి విజయ్ కుమార్ ఫైనాన్స్ మేనేజర్ మోడీ టయోటా సికింద్రాబాద్, మరియు, మహబూబాబాద్ జిల్లా దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్ జి సక్రు నాయక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ మొలకలపల్లి లక్ష్మి చౌదరి, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఖిజరుల్లా, గౌరవ సలహాదారులు రాచ మల్ల ఉమా యాదవ్, వైస్ చైర్మన్ మామిడాల ఝాన్సీ, జిల్లా కన్వీనర్ దామల్ల జయ, ప్రచార కార్యదర్శి ఆకారపు కృష్ణవేణి, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దపాక విజయ్, గద్దల మరియా కుమారి, షేక్ జమీల్, ఖమ్మం నియోజకవర్గం చైర్మన్ షేక్ యాసిన్, సత్తుపల్లి నియోజకవర్గ చైర్మన్ అల్లాడి రాము, పాలేరు నియోజకవర్గ చైర్మన్ మందాడి సామ్రాజ్యం, మధిర నియోజకవర్గం చైర్మన్ షేక్ ఫక్రుద్దీన్, వైరా నియోజకవర్గ చైర్మన్ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సమస్యలను ఎల్లవేళలా ముందుండి కృషి చేస్తాం

**ఆర్బిఓఎల్ అధినేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి**





నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 27:హమాలీ కార్మికుల సమస్యలను ఎల్లవేళలా ముందుండి కృషి చేయడం జరుగుతుందని ఆర్బిఓఎల్ అధినేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూర్ హమాలీ కార్మిక సంఘం పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. హమాలీ కార్మికులకు ఐదు ఎకరాల స్థలము కేటాయించి..నాలుగు నెలల్లో భూమిని ఫెన్సింగ్ చేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిదంగా వారికి ఇండ్లు, తదితర సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. అంతకుముందు హమాలీ కార్మిక సంఘం నూతన కార్యవర్గం 2024-26 ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా మస్తీపురం చిన్న అంజప్ప, ప్రధాన కార్యదర్శి చంద్రబండ నర్సిములు, తదితర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం కొనసాగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్, తాండూర్ మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, నర్సిరెడ్డి, ది గ్రీన్ అండ్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పటేల్ కిరణ్ కుమార్, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, సోమశేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హబీబ్ లాల, వెంకట్ రాములు గౌడ్, హబీబ్ ఆల్వీ, శ్రీనివాస్, బీమప్ప, అశోక్, గుండప్ప, వీరేశం, బాలప్ప, వెంకటేష్, మల్లప్ప,భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వైభవంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవం

**శ్రీఅయ్యప్ప స్వామి పల్లకి సేవలో పాల్గొన్న బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధినవంబర్ 27:వికారా బాద్ జిల్లా తాండూర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవం వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల గుండా హరిహర సుతుడుశ్రీ అయ్యప్ప స్వామి ఊరేగింపు పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆర్బిఓఎల్ అధినేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు ఆలపించిన భక్తి గేయాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ముద్దాపూర్ పెద్దమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట , కళ్యాణ మహోత్సవ కార్యక్రమం

**ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో**





కుకునూరు పల్లి మండలం, నవంబర్,27,(నగరనిజం): ముద్దాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, మరియు, కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమంలో భాగంగా హోమ కార్యక్రమం, ధాన్య నివాసం, పుష్పార్చన, కళ్యాణ మహోత్సవం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం చెప్పడం జరిగింది అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మ వారి యొక్క ప్రసాదం స్వీకరించడం జరిగింది. అంతేకాకుండా ముదిరాజ్ సంఘం తరఫున అమ్మవారికి బోనాలు ఊరేగింపుతో సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముద్దాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూం శ్రీకాంత్ రెడ్డి, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రిప్పల కనకయ్య ముదిరాజ్ , ఉపాధ్యక్షులు, కాయిత బిక్షపతి ముదిరాజ్ , జనరల్ సెక్రెటరీ కొంతం రాజు ముదిరాజ్ , జాయింట్ సెక్రెటరీ, కాయితం కనకయ్య ముదిరాజ్ , ట్రెజరర్ కొంతం బాల్ నర్సు ముదిరాజ్, మెంబర్ మలిద స్వామి ముదిరాజ్, గౌడుగు కిషన్ ముదిరాజ్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రిప్పల స్వామి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, గౌడుగు కరుణాకర్, గౌడుగు శేఖర్,ఆర్ ఏసు, సతీష్, ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు, ముదిరాజ్ సంఘం నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# పిల్లిగుండ్ల నుంచి శబరిమలకు పాదయాత్ర

**38 రోజులపాటు సాగిన పాదయాత్ర**
**దర్శనం అనంతరం గ్రామానికి చేరుకున్న స్వాములు**
**స్వాములను కలిసిన వై. మాధవ్ ఎన్. మల్లేశం ధరణి కుమార్**



శంకర్ పల్లి/నగర నిజం: శంకర్ పల్లి మండలంలోని పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి స్వాములు శబరిమల పాదయాత్రలో పూర్తి చేశారు. పిల్లిగుండ్లలోని అయ్యప్ప స్వామి సన్నిధానం నుంచి ప్రారంభించి 38 రోజుల సుదీర్ఘ పాదయాత్ర శబరిమలకు చేరుకున్నారు. కనులారా హరిహర సుతన్ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. యాత్ర మొత్తం అయ్యప్ప స్వామిని మదిలో తలుచుకుంటూ ముందుకు సాగామన్నారు స్వాములు. అయ్యప్ప స్వామి కృపతోనే తమ యాత్ర దిగ్విజయంగా పూర్తయిందని తెలిపారు. అయ్యప్ప స్వామి దర్శనానంతరం తిరిగి పిల్లిగుండ్ల గ్రామానికి చేరుకున్నారు. పాదయాత్ర పూర్తిచేసిన స్వాములను వై.మాధవ్, ఎన్. మల్లేశం, ధరణి కుమార్ కలిశారు. యాత్రకు సంభందించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి





పెద్ద శంకరంపేట(నగరనిజం) ప్రతినిధి రమేష్ నవంబర్ 27పెద్ద శంకరంపేట్.. జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.. ఈ సందర్భంగా నేరాల కు సంబంధించిన రికార్డులు సైతం పరిశీలించారు. నేరాలకు సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు.. వచ్చే నెల డిసెంబర్ 14వ తేదీన లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.. లోక్ అదాలత్ లో ఆయా కేసులకు సంబంధించిన పలువురు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ సూచించారు.. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ .. పేట ఎస్సై శంకర్ ఏఎస్ఐ విట్టల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ICAR-CRIDAలో రెసిలెంట్ బేసిన్ డెవలప్‌మెంట్ కోసం క్యాచ్‌మెంట్ రెసిలెన్స్ ఇండెక్స్ అభివృద్ధిపై ప్రాంతీయ కన్సల్టేషన్ వర్క్‌షాప్







**హైదరాబాద్ / నగరనిజం :** రెసిలెంట్ బేసిన్ డెవలప్‌మెంట్ కోసం క్యాచ్‌మెంట్ రెసిలెన్స్ ఇండెక్స్ డెవలప్‌మెంట్‌పై రెండు రోజుల ప్రాంతీయ కన్సల్టేషన్ వర్క్‌షాప్‌ను IWMI మరియు ICAR-CRIDA, ICAR-సెంట్రల్‌రీసెర్చ్‌ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ హైదరాబాద్‌లో 26-27 నవంబర్ 2024 మధ్య నిర్వహించాయి .వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ డాక్టర్ముఖేష్కుమార్సిన్హాహాజరయ్యారు. ICAR-CRIDA ఇన్‌ఛార్జ్‌డైరెక్టర్డాక్టర్ . SK బాల్ ప్రముఖులకు మరియు పాల్గొనేవారికి స్వాగతం పలికారు. మరియు ICAR-CRIDA యొక్క ఓవర్-వ్యూను వివరించారు.డాక్టర్అలోక్సిక్కా, IWMI ప్రతినిధి వర్క్షాప్ ఉద్దేశాన్ని వివరించారు. తనకీలక ప్రసంగంలో కరువు మరియు నీటికొరతతోపాటు ప్రమాదం మరియు స్థితిస్థాపకత పారామితులను పరిగణనలోకి తీసుకుని ఇంటిగ్రేటెడ్ క్యాచ్‌మెంట్ రెసిలెన్స్ ఇండెక్స్ (CRI) అభివృద్ధి ఆవశ్యకతను వివరించారు .డాక్టర్ గిరిరాజ్ అమర్‌నాథ్, ప్రిన్సిపల్ రీసెర్చర్ ఇంటిగ్రేట్ ప్రాజెక్ట్ లీడ్, IWMIఈ వర్క్‌షాప్అంచనాలనునొక్కిచెప్పారు. ICAR ఇంటిగ్రేట్ ప్రాజెక్ట్ మరియు క్యాచ్‌మెంట్ రిస్క్ అండ్ రెసిలెన్స్ ఇండెక్స్ (CRI) గురించి అతను వివరణాత్మక వివరణ ఇచ్చాడు డాక్టర్ముఖేష్కుమార్సిన్హాతన కీలక ప్రసంగంలో సిఆర్ఐ ఇండెక్స్‌ను అభివృద్ధి చేయడంలో తన సహకారాన్ని అందించారు మరియు గోదావరి బేసిన్ నిర్వహణకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని నొక్కి చెప్పారు.క్యాచ్‌మెంట్ రెసిలెన్స్ ఇండెక్స్ (CRI) అభివృద్ధి అనేది ICAR మరియుదానికేంద్రం CRIDAమరియుIIWMలసహకారంతో భారతదేశంలో వ్యవసాయ విపత్తు రిస్క్ మేనేజ్‌మెంట్ స్ట్రాటజీ INTEGRATE ద్వారా పెరుగుతున్న వ్యవసాయ స్థితిస్థాపకతను ప్రోత్సహించడానికి మరియు అంతర్జాతీయ నీటి నిర్వహణ సంస్థ (IWMI) ద్వారా అమలు చేయబడిన విస్తృత చొరవలో భాగం. .సమీకృత క్లైమేట్ రిస్క్ మేనేజ్‌మెంట్‌కు మార్గనిర్దేశం చేయడానికి క్యాచ్‌మెంట్ ప్లానింగ్ మరియు పునరావాసం కోసం CRI యొక్క ప్రాముఖ్యతపై విభిన్న వాటాదారులతో ఒక వినూత్న సహ-రూపకల్పన మరియు సహ-అమలు ప్రక్రియను అభివృద్ధి చేయడం ప్రాజెక్ట్ లక్ష్యం.IIWM, ICAR-CRIDA, ICAR-IIWM, NRSC, ICRISAT, NIH, తెలంగాణ నీటిపారుదల శాఖ, NABARD, WALAMTARI, ANGRAU మరియు ఇతర రాష్ట్ర శాఖలతో సహా వివిధ సంస్థల నుండి మొత్తం 42 మంది భాగస్వాములు చురుకుగా పాల్గొన్నారు.

# పద్మశ్రీ డాక్టర్ మోహన్ బాబు తన సినీ ప్రస్థానం 50 సంవత్సరాలలో అడుగుపెడుతున్న సందర్భంగా

## మోహన్ బాబుకి అభినందనలు తెలిపిన డాక్టర్ మల్లెపూల వెంకటరమణ



**హైదరాబాద్ / నగరనిజం :** స్వర్గం నరకం చిత్రం ద్వారా హీరోగా పరిచయమై 1982 సంవత్సరం శ్రీ లక్ష్మీ ప్రసన్న బ్యానర్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతుల మీదుగా స్థాపించారు ప్రతిజ్ఞ చిత్రాన్ని మోహన్ బాబు నిర్మాతగా హీరోగా నిర్మించి విజయాన్ని సాధించారు ఇలాంటి విజయాలు ఎన్నో చిత్రాలు నటించారు అల్లుడుగారు అసెంబ్లీ రౌడీ రౌడీ గారి పెళ్ళాం బ్రహ్మ మేజర్ చంద్రకాంత్ పెదరాయుడు రాయలసీమ రామన్న చౌదరి మరెన్నో మరపురాని చిత్రాలను నిర్మాతగా నటుడు గా శ్రీ విద్యానికేతన్ విద్యా సంస్థను స్థాపించి మోహన్ బాబు ఎంతోమంది విద్యార్థులను యూనివర్సిటీ ద్వారా డాక్టర్స్ ఇంజనీర్లు తయారు చేస్తే తన నట జీవితంలో 50 సంవత్సరాల ప్రయాణంలో అడుగుపెడుతున్న ఆ కలెక్షన్ కింగ్ మోహన్ బాబు గారికి భగవంతునీ ఆశీస్సులు ప్రజల ఆశీస్సులు అభిమానుల అండదండలు ఉండాలని డాక్టర్ మల్లెపూల వెంకటరమణ తెలిపారు.

# ఘనంగా షిరిడి సాయి భక్త ఐక్యవేదిక సమావేశం



నాగోల్/నగర నిజం : షిరిడి సాయి భక్త ఐక్యవేదిక సమావేశం నాగోల్ లోని దేవకి కన్వెన్షన్ హాల్లో ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సమావేశానికి కొత్తపేట్ గ్రీన్ హిల్స్ కాలనీలోని సాయిబాబా మందిరం నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు పల్లె దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సాయిబాబా పై జరపే దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సాయిబాబా అనే వ్యక్తి ఏ మతానికి చెందిన వ్యక్తి కాదని సబ్కా మాలిక్ ఏక్ అని ప్రబోధించిన గొప్ప వ్యక్తి అని, మానవసేవయే మాధవసేవగా జీవితాన్ని కొనసాగించారని అన్నారు. ఎవరైనా బాబా జోలికి వస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. అందరూ బాబా భక్తులు ఒకచోట చేరడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్ రెడ్డి, సునీల, సౌమ్య, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మకర జ్యోతి భజన మండలి సేవ సమితిలో భజన, పూజా కార్యక్రమాలు లభ్యం









ఉప్పల్/నగర నిజం : ఉప్పల్ బీరప్ప గడ్డ విజయ దుర్గ ఉప్పలమ్మ ప్రధాన దేవాలయ అభివృద్ధి అర్చకులు మకర జ్యోతి భజన మండలి సేవ సమితి నిర్వాహకులు బ్రహ్మశ్రీ పరిపూర్ణ శాస్త్రి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప అయ్యప్ప స్వాములకు గణపతి హోమాలు, మహా పడిపూజలు, భజన కార్యక్రమాలు, అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి సెట్టింగ్స్, పూజలు ఆర్కెస్ట్రా భజనలు బ్రాస్ బ్యాండ్ ఎన్నో రకాల అలంకారాలు, అయ్యప్పకు సంబంధించిన సెట్టింగ్స్ అరటి మండపాలు, మాలధారణాలు, ఇరుముడులు కట్టుడు, దర్శనాలకు తీసుకవెళ్లడం, శబరిమల అయ్యప్ప సన్నిధిలో సేవలు చేయుటం జరుగుతుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు బ్రహ్మశ్రీ పరిపూర్ణ శాస్త్రి గురుస్వామి మాట్లాడుతూ 32 ఏళ్ల నుండి అయ్యప్ప పూజలు, భజన్స్, సెట్టింగ్స్, స్తోమత కొద్ది మా సేవలు అందిస్తున్నామని అన్నారు. మరిన్ని వివరాల కొరకు 9948772254, 9440858247, 9948779413 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

28 గురువారం,నవంబర్,2024

# భీమగౌని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ



పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ ,(నగరనిజం): కుత్బుల్లాపూర్ గ్రామంలో భీమగౌని ఆంజనేయులు గౌడ్ గురు స్వామి 18 వ మహా పడిపూజ భీమగౌని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కుత్బుల్లాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ భీమగౌని భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ. భక్తిశ్రద్ధలతో భజన మండలి పాటలతో అయ్యప్ప స్వామి ఆట పాటలతో పడిపూజ ఘనంగా నిర్వహించామని అయ్యప్ప స్వామి దీవెనలు మా కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ఆ స్వామిని వేడుకున్నానని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు ఈ మహా పడిపూజ కార్యక్రమానికి పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి. పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి. అబ్దుల్లాపూర్ మెట్టు మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్. మండల జడ్పిటిసి మాజీ బింగి దేవదాస్ గౌడ్. ఈసీ శేఖర్ గౌడ్ మామ రాష్ట్ర నాయకులు. కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ తురుకయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. పండు గుల జయశ్రీ రాజు పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ చైర్మన్. గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్. సిహెచ్ భాస్కర్ చారి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్. కొత్త కురుమ సత్తయ్య టి ఎస్ సి ఏ బి వైస్ చైర్మన్. అంబర్పేట మున్సిపాలిటీ కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి. వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వార్డ్ మెంబర్స్ బంధుమిత్రులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీతో అల్లుఅర్జున్ ను కలిసి అవకాశం







హైదరాబాద్ ,(నగరనిజం):ప్రముఖ కుకీ బ్రాండ్‌లలో ఒకటి గా వున్న సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప 2: ది రూల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ప్రత్యేక భాగస్వామ్యంలో భాగంగా, సినిమా విడుదలకు ముందు సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ప్రత్యేకంగా తయారు చేసిన పరిమిత-ఎడిషన్ పుష్ప 2 ప్యాక్‌లను విడుదల చేసింది. అల్లు అర్జున్ తన ఐకానిక్'పుష్ప'అవతార్‌లో కనిపించే ప్రత్యేకమైన చిత్రాలు ఈ ప్యాక్‌లు కలిగి ఉంటాయి. అభిమానులకు వినియోగదారులకు చిత్రాలు ఈ ప్యాక్ పై కలిగి ఆసక్తికరంగా ఇవి నిలుస్తాయి.అంతేకాకుండా , 'బిగ్గెస్ట్ ఫ్యాన్ బిగ్గెస్ట్ ఫాంటసీ' పోటీతో సూపర్‌స్టార్ అల్లు అర్జున్‌ని కలిసే అవకాశాన్ని ఐదుగురు వ్యక్తులకి లభించేలా చేస్తుంది. ఈ పోటీలో పాల్గొనేవారు ప్రత్యేక ప్రచార మైక్రోసైట్ (www.biggestfanbiggestfantasy.com)లో ప్రత్యేక ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్) ఫిల్టర్‌ని ఉపయోగించి సెల్ఫీ తీసుకోవాలి. అద్భుతమైన బహుమతులు గెలుచుకునే అవకాశం పుష్ప స్టార్ ని కలిసే అవకాశం కోసం బ్రాండ్‌ను ట్యాగ్ చేస్తూ దానిని వారి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పుష్ప స్టార్ ని ట్యాగ్ చేయాలి. ఇంతే కాదు! పుష్ప స్ఫూర్తిని పురస్కరించుకుని డార్క్ ఫాంటసీ హైదరాబాద్‌లోని ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఐఎఫ్ హెచ్ఈ) యూనివర్సిటీలో భారీ 'ఫ్యాన్ ర్యాలీ'ని నిర్వహించింది.

# బహిరంగ సభను జయపద్రం చెయ్యాలి




గట్టుప్పల (నగరనిజం): ప్రతినిధి రమేష్ : డిసెంబర్ 2న జరిగే మహా ప్రదర్శన భారీ బహిరంగ సభను జయప్రదం చెయ్యాలని సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం అన్నారు, వారు మాట్లాడుతూ...నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయాలంటే శ్రీశైలం సొరంగ మార్గం డిండి ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం తగిన నిధులు కేటాయించకపోవడం వలన పనులు నత్తనడకన సాగుతున్నాయని ప్రాజెక్టుల పూర్తి కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దివాలా తీస్తున్నాయని అన్నారు ప్రజా పోరాటాలకు ప్రజలు కార్మికులు మహిళలు అత్యధికంగా పాల్గొని ఉద్యమాలకు రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, సిపిఎం టౌన్ కార్యదర్శి పెదగాని నరసింహ,సిపిఎం సీనియర్ నాయకులు ఎండి రబ్బాని, నాయకులు కర్నాటి యాదయ్య, పసుపుల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 1016 కళాశాలతో అయ్యప్ప స్వామికి కేరళ పద్ధతితో పునఃజీవం



నగర నిజం/ పాతబస్తీ : హైదరాబాద్ పాత బస్తి గౌలిపుర డివిజన్లోని శ్రీరామ్ నగర్ కాలనీ అయ్యప్ప దేవాలయంలో ఈరోజు 25 వ వార్షికోత్సవ సందర్భంగా కేరళ సాంప్రదాయ బద్ధంగా 1016 కలశాలతో కలశాభి మండల మహోత్సవంలో ఆలయ నిర్మాణం కూడా 24 25 సంవత్సరాలు నిండడంతో స్వామి వారి పునర్జీవనం, పున ప్రతిష్ట ,పున ఆయుషు, కేరళ సంప్రదాయబద్ధంగా పూజ చేయడం జరిగింది దేవాలయ చైర్మన్ పొట్టేలు సదానంద యాదవ్ దేవాలయ ధర్మకర్త గణేష్ గురు స్వామి,శ్రీ సుంద లం సురేష్ జ్యోతి సుందాలం శంకర్ పద్మావతి, సుందళం నాగభూషణం ,లక్ష్మి కృష్ణ స్వామి ,సతీష్ గురు స్వామి ,ఇతర గురు స్వాములు కాశీ పీఠం వేదాగ మా పాఠశాల విద్యార్థులు చే పారాయణం నిర్వహించారు ఆలయంలో బలిపీఠం కూడా నిర్వహిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప ఆశీస్సులు పొందుతున్నట్టు రాజన్ నంబూరి వివరించారు.

# ' విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి '

## పట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ మంగ జగదీశ్వర్ యాదవ్

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో నాసా స్పేస్ ప్రాజెక్టు




ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 ( నగరనిజం ) : విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ బర్ల మంగ జగదీశ్వర్ యాదవ్ ఆకాంక్షించారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో స్కూల్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, జోనల్ ఏజీయం సయ్యద్ ఖాసిం అలీ సహకారంతో విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పట్ల ఆసక్తిని కలిగించే దానిలో భాగంగా స్పేస్ ప్రాజెక్టు నిర్వహించారు. దానికి సంబంధించి విద్యార్థి,విద్యార్థుల ద్వారా ప్రాజెక్టులు తయారు చేయించి వారికి నాసా కిట్లను అందజేశారు. భవిష్యత్తులో భూమిపైన అధిక కాలుష్యం కారణంగా నివాసయోగ్యం కానప్పుడు ఏ విధంగా మనం స్పేస్ ని ఉపయోగించుకోవచ్చునో అక్కడ నివాసయోగమైన పరిస్థితి ఎలా కల్పించుకోవాలో దానిపై పరిశోధనలో భాగంగా కొన్ని ప్రాజెక్టులు విద్యార్థులకు కేటాయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మంగ జగదీశ్వర్ యాదవ్ మాట్లాడుతూ...విద్యార్థులు విద్యార్థి దశ నుండే శాస్త్ర పరిశోధనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వాటికి సంభందించిన ప్రాజెక్టులు తయారు చేయడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. ఇందుకు విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ డి రమేష్, కౌన్సిలర్ జెర్కొని బాలరాజ్, స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, డీన్ రాకేష్, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి, సి - బ్యాచ్ ఇంఛార్జి శ్రీనివాస్, నాసా ఇంచార్జ్ బాపూజీ, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ప్రతినిధులు సహకరించాలి

## రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 ( నగరనిజం ) : రంగారెడ్డి జిల్లాలో ఆరోగ్యం, విద్య కోసం సీఎస్ఆర్ కింద సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ప్రధాన పరిశ్రమల ప్రతినిధులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సీఎస్ఆర్ కింద సహకారంపై ప్రధాన పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఆరోగ్యం, విద్య కోసం అన్ని పరిశ్రమలు సీఎస్ఆర్ కింద సహకరించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయలు, ఫర్నిచర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఆసుపత్రులలో అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. ఇప్పటికే వివిధ రంగాల్లో సీఎస్ఆర్ కింద సహకారం అందిస్తున్న పారిశ్రామికవేత్తలందరినీ అదనపు కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ప్రధాన పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాపై అఖిలపక్ష సమావేశం



ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో ఆర్డీఓ అనంతరెడ్డి బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి బూతుకు బీఎల్ఓలను నియమించి, ఓటరు జాబితాలో తప్పులను సవరించే విధంగా కృషి చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పలు పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఓటర్ల జాబితా, తప్పొప్పుల సవరణ జాబితాలను అఖిలపక్ష నేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బోడ సామెల్, వంశీ, బీజేపీ నాయకులు బోసుపల్లి ప్రతాప్, విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు విజయ్, బీఆర్ఎస్ నాయకులు నిట్టు జగదీశ్వర్, టీడీపీ నాయకులు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల ద్వారానే ఎన్నికలు

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 ( నగరనిజం ) : ఎన్నికలను ఈవీఎంల ద్వారానే నిర్వహించాలని భారత దేశ ప్రధాన న్యాయ స్థానం (సుప్రీంకోర్టు) ఆదేశించినదని, ఈవీఎంల వినియోగమును సుప్రీంకోర్టు సమర్థించినదని రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందని, భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు.

# విధ్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

## విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి

## శేరిగూడ ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ





ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 ( నగరనిజం ) : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని శేరిగూడ ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మెనూ ప్రకారం ఆహారం అందించాలని కోరారు. ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండేలా చూడాలని, బియ్యం, సరుకులు నాణ్యత లేకుంటే వెంటనే మార్చాలని అన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ కూడా రాజీపడోద్దన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. చలి ఎక్కువ ఉండడంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో, మధ్యాహ్నం భోజన కార్మికులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఆయన వెంట జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు, సూపరింటెండ్ హైమావతి, ఎంఈఓ హీర్యానాయక్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, మధ్యాహ్నం భోజన కార్మికుల, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఎరేనాలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి కూతురి వివాహ వేడుక

**వివాహ వేడుకలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





రాజేంద్రనగర్, నవంబర్ 27(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ విమానాశ్రయం పరిధిలోని జీఎంఆర్ ఎరేనా లో ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల జగదీశ్వర్ రెడ్డి కూతురి వివాహ వేడుక కన్నుల పండువగా జరిగింది. బుధవారం నాడు జరిగిన ఈ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ గౌడ్, కొడిగంటి చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయం జీఎంఆర్ ఏరేనా వద్ద పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

# గురుకుల ఒలంపిక్స్ 2024

## శ్రీ స్వామినారాయణ గురుకుల అంతర్జాతీయ పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన గురుకుల అంతర పాఠశాలల క్రీడోత్సవాలు




మొయినాబాద్, 27,నవంబర్,2024/నగరనిజం: రంగారెడ్డి జిల్లా, మొయినాబాదు మండలం యెంకపల్లి గ్రామ పరిధిలో గల శ్రీ స్వామి నారాయణ గురుకుల అంతర్జాతీయ పాఠశాల ప్రాంగణంలో బుధవారం ప్రారంభమై ఈ క్రీడోత్సవాలు శనివారం వరకు నిర్వహించబడతాయి. ఈ క్రీడోత్సవాల్లో భాగంగా 108 పాఠశాలల నుంచి దాదాపుగా10,130 మంది విద్యార్థులు 26 రకాల ఆటలు మరియు క్రీడల పోటీలు 1532 మ్యాచ్లతో ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను స్వాగతించి,వారిని పుష్పమాలలతో సత్కరించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించే విధంగా శ్రీ స్వామినారాయణ గురుకుల విద్యార్థులు ప్రదర్శించారు. మొదట భగవాన్ స్వామినారాయణ పూజ, పాఠశాల ప్రార్థన జరిగినది.అతిథుల పరిచయము ఆంగ్లోపాధ్యాయులైన అభినవ్ సింగ్ గారు పాఠశాల పక్షాన అతిధులకు స్వాగతం పలుకుతూ ప్రసంగించారు. తదనంతరం గురుకుల ఒలంపిక్ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఇందులో భాగంగా క్రీడాజ్యోతి ప్రజ్వలనను ముఖ్య అతిథులు, గౌరవ అతిథులు గావించారు.తదుపరి శ్రీ స్వామి నారాయణ గురుకుల అంతర్జాతీయ పాఠశాల హాస్టల్ విభాగానికి చెందిన ప్రిన్సిపాల్ ఆర్ పి ప్రవీణ్ కుమార్ గారు విద్యార్థులచే క్రీడా ప్రతిజ్ఞను చేయించినారు. ఈ క్రీడోత్సవానికి విచ్చేసినటువంటి ముఖ్య అతిథులు మన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు గౌరవనీయులైన శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రసంగిస్తూ ఈ క్రీడోత్సవాలు ఉల్లాసాన్ని,ఉత్సాహాన్ని కలిగిస్తాయని ఈ ఆటలు మరియు క్రీడలను ఆడుటకు వచ్చిన ప్రతి విద్యార్థిని కూడా పేరు పేరున అభినందిస్తున్నానని, ప్రతి విద్యార్థి చదువుతోపాటు, శరీర దారుఢ్యాన్ని పెంచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఈ ఆటలు మరియు క్రీడల వలన కీర్తి ప్రతిష్టలు లభించడమే కాక, స్నేహ,సత్సంబంధ బాంధవ్యాలు పెంపొందించుకోగలమని గెలుపు,ఓటములు సహజమేనని ప్రతి ఒక్కరూ గెలుపు కోసం శ్రమించాలని తన ప్రసంగంలో ఉద్ఘాటించారు. చైర్మన్ కం మేనేజింగ్ డైరెక్టర్ రెనోవా హాస్పిటల్ అధినేత అయిన డాక్టర్ శ్రీ పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ క్రీడలు మరియు ఆటలు ఆడటం వల్ల శారీరక,మానసిక ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుపుతూ రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ మరియు రక్త పోటు స్థాయిలను తగ్గించగలమని, మానసిక స్థితిని మెరుగుపరచి కండరాల బలాన్ని ఊబకాయ ప్రమాదాన్ని తగ్గించి ,శరీర,మానసిక శక్తి స్థాయిలను పెంచుతుందని, చిన్న వయసులో నుంచి ఆటలాడడం అలవాటైతే కొన్ని వ్యాధుల నుండి విముక్తి పొందడమే కాక, ఊపరితిత్తుల పనితీరు మెరుగుపడి,ఎక్కువ ఆక్సిజన్ శరీరానికి సరఫరా అవుతుందని, క్రీడల ద్వారా వృద్ధాప్యంలో కూడా ఎముకల బలాన్ని మెరుగుపరుస్తుందని, అందుకే విద్యార్థి దశ నుంచే క్రీడల ప్రాముఖ్యతను అర్థం చేసుకొని శరీర పోషణకు కావలసిన ఆరోగ్యకరమైన పోషకాహారాలు తీసుకుంటూ ఉంటే,విద్యార్థిగా మరియు సమాజంలో బాధ్యత గల పౌరునిగా జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవడం,పరీక్షల ఒత్తిడిని అధిగమించడం, పరస్పర గౌరవం,సహాయ,సహకారముల విలువలను అర్థం చేసుకోగలగడం, జవాబుదారీతనము, నాయకత్వ లక్షణాలు పెంపొందడమేకాక, బాధ్యత మరియు విశ్వాసముతో పనిచేయడం,శారీరక,మానసిక శక్తుల పెంపొందించుకోవడం వంటి నైపుణ్యాలు నేర్చుకోగలమని తన ప్రసంగంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.పరమ పూజ్య సుఖవల్లభ దాసుజీ స్వామీజీ గారు మాట్లాడుతూ మా ఈ శ్రీ స్వామినారాయణ గురుకుల అంతర్జాతీయ పాఠశాలలో విద్య, సద్విద్య, బ్రహ్మవిద్యలతోపాటు, మన జంట నగరాలలో కల అన్ని పాఠశాలలతో కలిసి, మెలసి అంతర పాఠశాల క్రీడోత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమము 2017 వ సంవత్సరం నుంచి ప్రారంభించి కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ క్రోడోత్సవాలు విద్యార్థులలో దేహదారుఢ్యంతో పాటు, క్రీడాస్ఫూర్తిని మరియు మానసికోల్లాసాన్ని పెంపొందించడానికి తోడ్పడగలవని అభిలషించారు.పరమ పూజ్య కృష్ణచరణ్ దాస్ జీ, పరమపూజ్య విశ్వదర్శన్ దాస్ జీ స్వామీజీ మరియు పరమపూజ్య హరివల్లభ దాస్ జీ స్వామీజీలు విచ్చేసిన అతిథులకు భగవాన్ శ్రీస్వామినారాయణ చిత్రపటములు మరియు శాలువలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేయడమేకాక, వారి సలహాలు, సూచనల మేరకు ,పరమపూజ్య సుఖవల్లభ దాస్ జీ స్వామీజీ గారు మరియు పరమ పూజ్య కృష్ణ చరణ్ దాస్ జీ స్వామిజీల మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమము కొనసాగించడం జరిగనది. ఈ క్రీడోత్సవ కార్యక్రమానికి సహాయ, సహకారాలు అందించడమే కాక, సూచనలు మరియు సలహాలు ఇచ్చి ఈ కార్యక్రమాన్ని తమ యొక్క భుజస్కంధాలపైన వేసుకొని, ముందుకు సాగించిన బోధనా సిబ్బంది మరియు బోధనేతర సిబ్బందికిని, సేవా విద్యార్థులకు శ్రీ స్వామినారాయణ గురుకుల యాజమాన్యం తరుపున స్వామిజీలు ప్రతి ఒక్కరికీ పేరు పేరున వారి సేవలను కొనియాడుతూ , వారికి తమ యొక్క ఆశీస్సులను, అభినందనలను అందజేశారు. అట్లాగే శ్రీ స్వామినారాయణ గురుకుల అంతర్జాతీయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హైస్కూల్ /డేస్కూల్ విభాగమునకు చెందిన శ్రీహర్ష గౌతమనాయుడుగారు ఈ క్రీడోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులకు కొన్ని మెలకువలు, సలహాలు మరియు సూచనలు తెలియజేశారు. అట్లాగే శ్రీ స్వామినారాయణ గురుకుల అంతర్జాతీయ పాఠశాల డే స్కూల్/ప్రైమరీ విభాగమునకు చెందిన ప్రధానోపాధ్యాయులు శేషుబాబు గారి వందన సమర్పణతో ఈ క్రీడోత్సవ ప్రారంభ కార్యక్రమం ముగిసినది.




# శంషాబాద్‌లో అక్రమార్కుల భరతం పట్టిన జలమండలి అధికారులు

**అనుమతులు లేకుండా అక్రమంగా నల్లా కనెక్షన్లు పొందిన ఏడుగురిపై క్రిమినల్ కేసులు నమోదు**

**శంషాబాద్ పరిధిలోని కుమ్మరి బస్తి, యాదవ్ బస్తి, కాపుగడ్డ ప్రాంతాల్లో జలమండలి విజిలెన్స్ అధికారుల సోదాలు**

**బి.రవి, బి.కృష్ణ, బి.కుమార్, బి.అంజయ్య, టి.భాస్కర్, మహబూబ్ బి ల పై ఆర్ జి ఐ ఏ పోలీసులకు ఫిర్యాదు చేసిన జలమండలి అధికారులు**






రాజేంద్రనగర్, నవంబర్ 27(నగరనిజం ప్రతినిధి):ఎలాంటి అనుమతులు లేకుండా దొడ్డి దారిన నల్లా కనెక్షన్లు పొందడం తో పాటు మోటర్లు బిగించి నీటి మోసాలకు పాల్పడుతున్న ఏడుగురిపై జలమండలి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకుక్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఈ మేరకు శంషాబాద్ పరిధిలో ఏడుగురు అక్రమార్కులను గుర్తించిన జలమండలి అధికారులు.... వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిందితులపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. జలమండలి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.... రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరి బస్తి, యాదవ్ బస్తి, కాపుగడ్డ ప్రాంతాల్లో కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా దొడ్డి దారిన ఇష్టానుసారంగా నల్లా కనెక్షన్లు తీసుకున్నారు. అంతేకాకుండా నల్లా కనెక్షన్లకు మోటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడుతున్నారు. ఈ నేపథ్యం లో అక్రమార్కుల భరతం పట్టేందుకు జలమండలి అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు శంషాబాద్ పరిధిలోని కుమ్మరి బస్తి, యాదవ్ బస్తి, కాపుగడ్డ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టిన జలమండలి విజిలెన్స్ అధికారుల బృందం... బి.రవి, బి.కృష్ణ, బి.కుమార్, బి.అంజయ్య,మెహబూబ్ బీ తోపాటు కే.బాలరాజు, టి.భాస్కర్ జలమండలి ద్వారా ఎలాంటి అనుమతులు పొందకుండానే రెండేసి నల్లాలు పొందినట్లుగా అధికారులు గుర్తించారు. అంతేకాకుండా వీరు నల్లా కనెక్షన్లకు మోటార్లు బిగించి దర్జాగా నీటి సౌర్యానికి పాల్పడుతున్నట్లుగా అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యం లో నిందితుల వద్ద నుండి ఎలక్ట్రిక్ మోటార్లు స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల కోసం శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జలమండలి అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టుబడ్డ ఏడుగురు నిందితులపై పీడీపీపీఏ చట్టం సెక్షన్ 3 ఐపిసి 326 (ఏ),303(2), సెక్షన్ల కింద పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి ఓ అండ్ ఎం డివిజన్ నెంబర్ -18 పరిధిలో ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా నల్ల కనెక్షన్లు పొందినా, మోటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడ్డా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి అధికారులు హెచ్చరించారు. ఎక్కడైనా అక్రమ నల్లా కనెక్షన్లు, నీటి చౌర్యం కు సంబంధించి తమ దృష్టికి వస్తే ప్రజలు వెంటనే 9989998100, 9989987135 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని జలమండలి అధికారులు సూచించారు.

# శంషాబాద్ -షాబాద్ రోడ్డుకు త్వరలోనే మహర్దశ - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**18 కోట్లతో తలపెట్టిన రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్ పరిధిలోని పద్మావతి గార్డెన్ నుండి నర్కూడ హనుమాన్ దేవాలయం వరకు 100 ఫీట్ల మేర రోడ్డు వెడల్పు పనులు**




రాజేంద్రనగర్, నవంబర్ 27(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ - షాబాద్ రోడ్డుకు త్వరలోనే మహర్దశ పట్టనుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శంషాబాద్ - షాబాద్ రోడ్డు త్వరలోనే 100 ఫీట్ల వెడల్పుతో విస్తరణ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మావతి గార్డెన్ నుండి నర్కూడ హనుమాన్ దేవాలయం వరకు 18 కోట్ల అంచనా వ్యయంతో తలపెట్టిన రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవారం నాడు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు భూమి పూజ చేసి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్... ఆర్ఎండి ద్వారా మంజూరైన 18 కోట్ల వ్యయంతో వంద ఫీట్ల మేర ఈ రోడ్డు విస్తరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. శంషాబాద్ - షాబాద్ రోడ్డులో వాహనాల రద్దీ పెరగడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ నుండి 100 ఫీట్ల వెడల్పుతో తలపెట్టిన రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే ఈ రూటులో ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ నేతలు గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ గౌడ్,పారేపల్లి శ్రీనివాస్‌గౌడ్, జీవై ప్రభాకర్, కౌన్సిలర్లు మహమ్మద్ జహంగీర్ ఖాన్, మేకల వెంకటేష్ ముదిరాజ్ తదితర నేతల పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో ఆరోగ్యం మరియు విద్య కోసం CSR కింద సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



రంగారెడ్డి జిల్లా ,నవంబర్ 27(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లాలో ఆరోగ్యం మరియు విద్య కోసం CSR కింద సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ప్రధాన పరిశ్రమల ప్రతినిధులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ CSR కింద సహకారం పై ప్రధాన పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఆరోగ్యం మరియు విద్య కోసం అన్ని పరిశ్రమలు CSR కింద సహకరించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయలు, ఫర్నిచర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఆసుపత్రులలో అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. ఇప్పటికే వివిధ రంగాల్లో CSR కింద సహకారం అందిస్తున్న పారిశ్రామికవేత్తలందరినీ అదనపు కలెక్టర్ అభినందించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ప్రధాన పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరయం

## కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి

మహేశ్వరం, నవంబర్, 27 (నగరనిజం) :పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు,రాచులూరు లేమూరు గూడూరు కటిక పల్లి అన్నోజిగూడ గూడూరు సరస్వతి గూడ, బైరాగి గూడా నిషిత కాలేజ్ విజయ కృష్ణ తదితర ప్రాంతాల్లో చెట్లకొమ్మల తొలగించడం కోసం విద్యుత్ లైన్ల పరిశీలన కోసం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు, కావున విద్యుత్ వినియోగదారులు రైతులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఎరెనాలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి కూతురి వివాహ వేడుక

## వివాహ వేడుకలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్






రాజేంద్రనగర్, నవంబర్ 27(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ విమానాశ్రయం పరిధిలోని జీఎంఆర్ ఎరేనా లో ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల జగదీశ్వర్ రెడ్డి కూతురి వివాహ వేడుక కన్నుల పండువగా జరిగింది. బుధవారం నాడు జరిగిన ఈ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ గౌడ్, కొడిగంటి చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయం జీఎంఆర్ ఏరేనా వద్ద పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

# జాతీయ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు రాజేష్ లిలోటియాను కలిసిన జెల్లపల్లి నరేందర్

## ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా జెల్లపల్లి నరేందర్



రాజేంద్రనగర్, నవంబర్ 27(నగరనిజం ప్రతినిధి):ఏఐసీసీ జాతీయ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు రాజేష్ లిలోటియా ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్. ఢిల్లీ పర్యటనలో ఉన్న జెల్లపల్లి నరేందర్... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పాల్గొన్న రాజ్యాంగ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన నరేందర్... ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజేష్ లిలోటియా ను బుధవారం నాడు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నరేందర్ వెంట ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు విజయ్ కుమార్ తదితర కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## కరీంనగర్ పాదయాత్రలో ఉద్యమకారులు కొంతం యాదిరెడ్డి డిమాండ్



ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 ( నగరనిజం ) : ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ పుట్టినరోజున ఉద్యమకారుల ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు పిలుపుమేరకు కరీంనగర్ అమరవీరుల స్థూపం దగ్గర నుంచి ఉద్యమకారుల మహా సంకల్ప పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారులు భారీగా తరలివెళ్లారు. ఈ పాదయాత్రకు తుర్కయంజాల్ మున్సిపల్ 17వ కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు బాబూలాల్, పాండునాయక్, తదితరులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కొంతం యాదిరెడ్డి మాట్లాడుతూ..అమరవీరుల స్థూపం నుండి వేములవాడ రాజరాజేశ్వరి టెంపుల్ వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ పుట్టినరోజున ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చి చరిత్రలో నిలిచిపోయే రోజుగా ఉద్యమకారులు గుర్తుపెట్టుకుంటారని ఆయన తెలిపారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నైన సరైన న్యాయం చేయాలని కోరారు. ఈ పాదయాత్రలో ఉద్యమకారులు, తదితరులున్నారు.

# ' బాల్య వివాహాలను అరికట్టాలి '

## బాలబాలికలు ఉన్నతంగా చదవాలి

## ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ శంకర శ్రీదేవి

## ఆశ్రిత డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు





ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 ( నగరనిజం ) : బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ శంకర శ్రీదేవి అన్నారు. ప్రధానమంత్రి బాల్యవివాహ ముక్త భారత్ అనే పిలుపు మేరకు బుధవారం ఇబ్రహీంపట్నం ఆశ్రిత బాలికల జూనియర్ కళాశాలలో ఇబ్రహీంపట్నం లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి, ఇబ్రహీంపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నరెడ్ల అంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధనంజయ్ గౌడ్ లు హాజరై బాల్య వివాహ చట్టం గురించి వివరంచారు. మైనర్ బాలబాలికల వివాహం చట్ట వ్యతిరేకమని అన్నారు. చెల్లుబాటు కాదని అలాగే అందుకు ప్రోత్సహించిన తల్లితండ్రులకు గాని ఇతర వ్యక్తులకు గాని రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఉంటుందని తెలిపారు. అలాగే బాలబాలికలు పూర్తిగా విద్యాపైనే దృష్టిసారించి, ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. తప్పుడు మార్గాలు ఎంచుకుని తల్లితండ్రులకు తలవంపులు తీసుకురావద్దని సూచించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బాలబాలికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, న్యాయవాద సంఘం ఉపాధ్యక్షులు ఆకుల రమేష్, న్యాయవాది దాసరి శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్మాకుల్‌లో సామాజికవేత్త కందకట్లకు మోకాలడ్డుతున్న స్వార్థపరులు

## కేజీబీవీ పాఠశాల సింగారింపులో అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్న వైనం

## సోను సూద్ పర్యటన వేళ అవాంతరాలు

## మాకేంటి అంటూ బేరసారాలకు దిగుతున్న స్వార్థపరులు





రాజేంద్రనగర్, నవంబర్ 27(నగరనిజం ప్రతినిధి):సర్కారు బడులను సింగారించడమే లక్ష్యంగా పెట్టుకొని సంపాదనను సామాజిక సేవ కోసం వినియోగిస్తున్న సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డికి పలువురు మోకాలడ్డుతున్నారు. సామాజిక సేవా... గీవా జాంతానై మాకేంటి.... అంటూ కొందరు స్వార్ధపరులు అడుగ డుగునా అడ్డంకులు సృష్టిస్తుండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దీంతో సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కందకట్ల సిద్దు రెడ్డి.... తనకు ఎదురవుతున్న చేదు అనుభవాలను చూసి విరక్తి చెందుతున్నారు. చిత్ర విచిత్రమైన ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.... రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజిక వేత్త కందకట్ల సిద్దు రెడ్డి... సర్కారు బడిలో చదివి జీవితంలో స్థిరపడ్డారు. అయితే బాల్య దశలో తాను పడ్డ కష్టాలు సర్కారు బడిలో చదివే ఏ విద్యార్థి పడకూడదు అనే లక్ష్యంతో ఆయన శంషాబాద్ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సొంత ఖర్చులతో అభివృద్ధి చేస్తున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా కార్పొరేట్ స్థాయి హంగులతో ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రమంలో శంషాబాద్ పరిధిలోని సిద్ధాంతిలో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మించిన సిద్దు రెడ్డి.... తాజాగా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలను సైతం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. అయితే ఎవరైనా సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకు వస్తే ఆయా గ్రామస్తులు ముందుండి నడిపించడం పరిపాటి. బట్ పాల్మాకుల్ లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలను సకల సౌకర్యాలతో ముస్తాబు చేస్తున్న కందకట్ల సిద్దు రెడ్డి... స్కూల్ ఆవరణ మొత్తం గోతులమయం, బురదమయం అయి ఉండడంతో మట్టి పోసి లెవెలింగ్ చేస్తున్నారు. స్కూల్ ఆవరణను లెవలింగ్ చేసి విద్యార్థులు భోజనం చేయడానికి వీలుగా షెడ్డుతో పాటు ఆడుకోవడానికి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని సిద్దు రెడ్డి భావిస్తున్నారు. అయితే గుంతలు పూడ్చి లెవలింగ్ చేయడానికి మట్టి అవసరం కావడంతో ఆయన విద్యాశాఖ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులను సంప్రదించారు.అధికారులు అనుమతి ఇవ్వడంతో పాల్మాకుల్ శివారు ప్రాంతం నుండి మట్టిని తెచ్చి స్కూల్ ఆవరణను లెవలింగ్ చేస్తున్నారు. అయితే గ్రామానికి చెందిన కొందరు సిద్దు రెడ్డి సామాజిక సేవా కార్యక్రమానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు. మట్టి తీస్తున్నావు సరే మాకేంటి... అంటూ కొందరు బేర సారాలకు దిగుతుండడం సిద్దు రెడ్డిని విస్మయానికి గురిచేస్తోంది.

### సోను సూద్ పర్యటనకు అవాంతరాలు

ఖర్చుకు వెనకాడకుండా సామాజిక సేవే లక్ష్యంగా కందకట్ల సిద్దు రెడ్డి కేజీబీవీ పాఠశాలను తీర్చిదిద్దుతుండడంతో ప్రముఖ బాలీవుడ్ సినీ నటుడు సోను సూద్ ఈనెల 29న కేజీబీవీ పాఠశాలకు రానున్నారు. సోను సూద్ పర్యటనను పురస్కరించుకొని సిద్దు రెడ్డి కేజీబీవీ పాఠశాల ముస్తాబు పనులను వేగవంతం చేశారు. అయితే ప్రస్తుతం పాల్మాకుల్ లో జరుగుతున్న పరిణామాలు సామాజికవేత్త సిద్దు రెడ్డిని తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నాయి.




# భగత్ సింగ్ కలలుగన్న సోషలిజం కొరకు యువత,విద్యార్థి లోకం ఆలోచించాలి

## ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్



కుత్బుల్లాపూర్, నవంబర్ 27,( నగర నిజం):భగత్ సింగ్ మేనల్లుడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాంధీనగర్,జగద్గిరిగుట్ట, మక్దుమ్ నగర్ భగత్ సింగ్ మార్గ్ లలో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి షాపూర్ నగర్ విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు సుమారు 600 మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భగత్ సింగ్ చిన్నతనంలోనే స్వంతంగా చదివి ఆలోచించే గుణం కలిగివుండెవరని అందుకే సమాజంలో జరిగిన అన్ని అన్యాయాలను ప్రశ్నిస్తూ వాటికి శాస్త్రీయమైన సమాదానాలు రాబట్టేవారని అందుకే తన జీవితంలో ఎవరు చెయ్యని సాహసాన్ని చేసి ఈ దేశ స్వాతంత్రం కోసం ఆశువులు బాసరని అన్నారు. తన చుట్టు ఉన్న సమాజాన్ని చూస్తూ అప్పటికే ఉన్న మత, కుల,లింగం లాంటివి మనుషులను విభజించటానికే ఉపయోగపడుతున్నాయని అలాంటి విభజన ఉండొద్దు అంటే ఈ దేశంలో అందరూ సమానులే అనేభావన తీసుకురావాలని ఆనాడే 17 సంవత్సరాల వయసులోనే నౌజవాన్ సభ ఏర్పాటు చేసి ప్రజలు ముక్యంగా యువత,మహిళలు కులం,మతం అనే అభిప్రాయాల నుండి దూరం ఉండాలని,శాస్త్రీయమైన విద్యను అభ్యసించాలని కోరాడని అన్నారు.అంతే కాకుండా ఈ దేశ సంపద కొంత మంది చేతిలో కేంద్రికృతం కాకుండా అందరికి చెందాలని దాన్ని కేవలం సోషలిస్టు వ్యవస్థతోనే సాధించవచ్చు అని అన్నారు.భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కారణం చదువని,చదివిన చదువును ఆచరణలో చూపాడు కాబట్టే అయినా ఇంతమందికి నేటికీ స్ఫూర్తిగా,చైతన్యం అందిస్తునె ఉన్నారని కావున భగత్ సింగ్ గురించి మాట్లాడాలని అప్పుడేప్రజాస్వామ్యం ను బతికించుకోగల్గుతామని అన్నారు.కావున యువత విద్యార్థులు భగత్ సింగ్ గురించి చదవాలని అన్నారు. భగత్ సింగ్ ఆనాడే మతం పేరుతో జరిగిన దోపిడీని,దౌర్జన్యాలను వ్యతిరేకించాడని,నేడు భగత్ సింగ్ బతికి ఉంటే మత రాజకీయాలను వ్యతిరేకించేవారని అన్నారు.ఈ సందర్భంగా గాంధీనగర్ లో ని ఠాగూర్ పాఠశాల విద్యార్థులు ఘనస్వాగతం పలకగా, జగతగిరిగుట్ట,భగత్ సింగ్ మార్గ్లో సిపిఐ నాయకులు,విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో నేతాజీ విద్యార్థులు స్వాగతం పలికారు. సంఘమిత్ర ,పటేల్,ఫ్రీడమ్,నాగార్జున,సాధన,బాపూజీ పాఠశాల విద్యార్థులు దేశభక్తి గేయాలా పై డాన్స్ చెయ్యగా,పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో.ప్రజానాట్యమండలి అధ్యక్షుడు శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య,జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,భాస్కర్ బృందం,వెంకటాచారి బృందం దేశభక్తి పాటలు పాడి విద్యార్థుల్లో ఉత్తేజని నింపారు.ఈ కార్యక్రమానికి. సిపిఐ కార్యదర్శి నేత్రుత్వం వహించగా జిల్లా కార్యవర్గ సభ్యుడు కిషన్,జనవిజ్ఞాన వేదిక నాయకులు వరప్రసాద్,రాష్ట్ర నాయకులు ఏసురత్నం,మహిళా సమాఖ్య నాయకురాలు హైమావతి, మండల కార్యదర్శులు శ్రీనివాస్,కృష్ణ, సత్యప్రచారక్ మోహన్ బైరాగి,డాక్టర్ రోష్ని,డాక్టర్ సోము మర్ల, డాక్టర్ జతిన్,రచయిత దీవికుమార్, సహాయ కార్యదర్శి దుర్గయ్య,కార్యవర్గ సభ్యులు సధనంద్,రాములు, సీ. వెంకటేష్, సహదేవ్ రెడ్డి,కే.వెంకటేష్,నర్సింహ రెడ్డి,రాంరెడ్డి,బాలరాజ్,రమేష్,,దావీద్, వాసు, సామెల్,రవి,నాగప్ప, సాయిలు,ఇమమ్ బాలాజీ, కనకయ్యలు పాల్గొన్నరు.ఈ కార్యక్రమ నిర్వాహకులు అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు సంతోష్ వెంకటేష్ లు నాయకత్వం వహించి వందన సమర్పణ చేశారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# బుడ్డా గౌరీ శంకర్ గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





కుత్బుల్లాపూర్, నవంబర్ 27,(నగర నిజం): కుత్బుల్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత నేత బుడ్డా లింగం గౌడ్ తనయుడు, స్థానిక కార్పొరేటర్ బుడ్డా విజయ శేఖర్ గౌడ్ సోదరులు బుడ్డా గౌరీ శంకర్ గౌడ్ దశదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని చింతల్ చంద్ర నగర్ లోని వారి నివాసంలో జరిగిన కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పాల్గొని బుడ్డా గౌరీశంకర్ గౌడ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం బుడ్డా గౌరీశంకర్ గౌడ్ కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 7,8 తేదీలలో జరుగు సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




కుత్బుల్లాపూర్, నవంబర్ 27,(నగర నిజం): సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న కుత్బుల్లాపూర్ ప్రగతి నగర్ లో జరుగు ప్రారంభ సభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు బుధవారం షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 7,8 తేదీలలో కుత్బుల్లాపూర్ ప్రగతి నగర్ లో సిపిఎం 3వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 7న ప్రారంభ సభ జరుగుతుందని ఈ సభకు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.7, 8 తేదీలలో జరుగు ప్రతినిధుల సభలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొంటున్న విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు రూపకల్పన చేస్తామని పాలక పార్టీలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అన్నారు . ఈ ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం , రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య డిజి నరసింహారావు పాలడుగు భాస్కర్ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి సత్యం లు పాల్గొంటారని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో జరిగే జిల్లా మహాసభలకు సాయం సహకారాలు అందించి పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో. సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు పసుల అంజయ్య రావుల స్వాతి ,కే కరుణాకర్ ఈ దేవదానం, కే శీను, కనకయ్య యాదవ రెడ్డి, సద్దాం నవీన్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ఎలక్షన్‌ను తలపించిన భాగ్యరధి జూనియర్ కళాశాల ఎలక్షన్స్



కుత్బుల్లాపూర్ నవంబర్ 27, (నగర నిజం): చింతల్ లోని భాగ్యరధి జూనియర్ కళాశాల లో విద్యార్థులకు ఎలక్షన్ విధానం తెలియజేయుటకు మరియు మాక్ అసెంబ్లీ పెట్టి అందులో సీఎం రోల్, ప్రతిపక్ష పార్టీ లీడర్, మరియు స్పీకర్ రోల్ చేయుటకు ప్రత్యక్షంగా ఎలక్షన్ నిర్వహించడం జరిగింది అనంతరం ఆరుగురు సీనియర్ విద్యార్థులు అర్జున్ మౌర్య డి.ప్రేమ్ కుమార్, ఎం.సాయి చరణ్ ,మహమ్మద్ అఫ్రోజ్ మహమ్మద్ తాజుద్దీన్ , మహమ్మద్ బిలాల్ ఎలక్షన్ లో పోటీ చేశారు. 22-11-24 నుండి25-11-24 వరకు నామినేషన్ సమర్పించారు.26-11-24 సింబల్స్ కేటాయించడం మరియు ప్రచారం చేసుకోవడం జరిగింది. 27-11-24 నా బ్యాలెట్ పేపర్ మరియు సీక్రెట్ బ్యాలెట్ బాక్స్ ద్వారా ఓటింగు సీనియర్ బాయ్స్ వినియోగించుకోగా 245 మంది విద్యార్థులలో 175 మంది ఓటింగ్ లో పాల్గొనడం జరిగింది. ఉదయం10 గంటల నుండి 12 గంటల వరకు ఒక క్రమ పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది. 12 గంటల తర్వాత బ్యాలెట్ బాక్స్ తెరిచి కౌంటింగ్ ప్రారంభించగా మహమ్మద్ తాజుద్దీన్ కు 81 ఓట్లతో ప్రథమ స్థానంలో సీఎం అభ్యర్థిగా. ఎంపిక. అయ్యారు.డి .ప్రేమ్ కుమార్ 36 ఓట్లతో ద్వితీయ స్థానంలో ప్రతిపక్ష లీడర్ గా మహమ్మద్ బిలాల్. 26 ఓట్లతో స్పీకర్ ఎంపిక కావడం జరిగింది. ఓటింగ్ లో పాల్గొన్న విద్యార్థులు అందరూ చాలా ఆనందాన్ని వ్యక్తం పరచడం జరిగింది. మాక్ అసెంబ్లీ జరపడానికి తగిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి విద్యార్థులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో. కళాశాల డైరెక్టర్లు ఎన్.వెంకట్ రెడ్డి ,సిహెచ్.గోవిందరెడ్డి జి.రమేష్ బాబు, కె.రామకృష్ణ, నల్ల జై శంకర్ గౌడ్. అధ్యాపక బృందం పాల్గొన్నారు.






Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE